స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 98

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 101 :: హైదరాబాద్, గురువారం 20 - 4 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

161391

మల్టిపర్పస్ విద్యలో పైలెట్ స్కీము

హైదరాబాదు, ఏప్రిల్ 19: నికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజి మల్టిపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు హైదరాబాదులోని మెథడిస్టు బాయ్స్ మల్టిపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు మల్టిపర్పస్ విద్యకై పైలెట్ స్కీమును అమలు పరచుటకు కేంద్ర విద్యా మంత్రాంగ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ డైరెక్టొరేట్‌చే సెలక్టు చేయబడినవి.

ఈ సందర్భంగా మెథడిస్టు బాయ్స్ మల్టిపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలుకు రు. 80 వేల గ్రాంటు ఇవ్వబడినది. రాష్ట్ర ప్రభుత్వం సైన్సు టెక్నికల్ కోర్సుల ప్రవేశ పెట్టడానికి అదనముగా రు. 176 వేల గ్రాంటు ఇస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణగృహనిర్మాణపథకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: మూడు సంవత్సరాల క్రితం గ్రామీణ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టినది లగాయతు 1961 ఫిబ్రవరి 28 వరకూ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 825 ఇళ్ళనిర్మాణం పూర్తిఅయింది. ఈవాళ లోకసభలో డాక్టర్ విజయానంద అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర గృహ నిర్మాణ సరఫరాశాఖ ఉపమంత్రి శ్రీఅనిల్ కె.చందా పైవిషయం తెలియజేశారు. అదే కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం రు. 86.64 లక్షల సొమ్ము తీసుకుందనీ, అందులో రు. 8.78 లక్షల సొమ్మువరకు ఈపథకము క్రింద ప్రయోజనం పొందే వారికి పంపిణీ చేసిందనీ కూడా శ్రీ చందా తెలియజేశారు.

క్యూబాకు సమితి సభ్యత్వరాజ్యాల సహాయం

ఐక్యరాజ్య సమితి అనుమతివ్వాలని రష్యా అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 19

క్యూబాపై విప్లవకారులు జరుపుతున్న దాడిని అరికట్టడానికి ఐక్యరాజ్యసమితి సభ్యత్వ రాజ్యాలు కాస్ట్రోప్రభుత్వానికి తోడ్పడేందుకు సమితి అనుమతి ఇవ్వాలని రష్యా నేడు కోరనది.

జనరల్ అసెంబ్లీ రాజకీయ కమిటీలో సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి జోరిన్ ప్రసంగిస్తూ యునైటెడ్ స్టేట్సు ఇతర రాజ్యాలు తిరుగుబాటుదార్లకు తోడ్పడుతున్నవని వాని మద్దతుతోనే విప్లవకారులు విజృంభిస్తున్నారని ఆరోపించాడు. క్యూబా విదేశాంగ మంత్రి డాక్టర్ రావుల్ రోవా గూడా యునైటెడు స్టేట్సును తీవ్రంగా విమర్శించాడు.

కొలంబియ యు. ఎస్. ప్రతినిధి అల్లాయ్ స్టీవెన్‌సన్ మాట్లాడుతూ తమ దేశం క్యూబాపై ఎట్టి దురాక్రమణకు దిగలేదని ప్రకటించాడు. తమ భూభాగంనుండి క్యూబాపై దాడులు జరగడం లేదన్నారు.

క్యూబాలోని యు.ఎస్.పౌరులు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 19

క్యూబాలోగల దాదాపు వేయిమంది యు.ఎస్. పౌరులు వారి ఆస్తిపాస్తుల రక్షణకు క్యూబా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోగలదని తాము ఆశిస్తున్నట్టుల యునైటెడ్ స్టేట్సు నిర్వాహకుడు స్విట్జర్ లాండ్ ద్వారా తెలిపింది. ఉభయదేశాలమధ్య దౌత్య సంబంధాలు లేనందువల్ల క్యూబాలో యు.ఎస్. ప్రయోజనాల స్విట్జర్ లాండ్ చూస్తున్నది.

కెనడా రక్షణ కళాశాల బృందం

భారత ప్రధానితో సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

భారతదేశంలో 10 రోజులపాటు పర్యటించే నిమిత్తం గ్రూప్ కెప్టెన్ ఎన్. జి. స్టర్లింగ్ నాయకత్వాన కెనడా జాతీయ రక్షణ కళాశాలకు చెందిన 16 గురు ఆఫీసర్ల బృందం ఇటీవల ఇక్కడికి వచ్చింది. వారు న్యూఢిల్లీలో నిన్న మధ్యాహ్నం పార్లమెంటు భవనంలో భారతప్రధానిని కలుసుకొన్నారు.

అటుతర్వాత సాయంకాలం ఆబృందం భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను వారి ఇంటి వద్ద కలుసుకొన్నారు

పంచవర్ష ప్రణాళికదృష్ట్యా దేశ ఆర్థికాభివృద్ధిసమస్యలు అనే విషయంపై వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ ప్రసంగాన్ని కూడా వీరు విన్నారు.

బుధవారంనాడు ఈ బృందం, ఢిల్లీకి దాపున పాల్ పాల్ వద్ద ఉన్న సమాజాభివృద్ధిబ్లాకునుసందర్శించారు. గురువారంనాటి ఉదయం వారు కాన్పూర్‌కు బయలుదేరి వెళ్ళారు.

హత్యానేరానికి ఇద్దరి ఉరితీత

హైదరాబాదు, ఏప్రిల్ 19

మర్రిమ్మ అనే యువతిని హత్య చేసిన నేరానికి ఖమ్మం జిల్లా హస్నాబాదు వాస్తవ్యులైన బండపల్లి బ్రహ్మయ్య మోటపోతుల సాయిలు అనేవారికి ఖమ్మం సెషన్స్‌జడ్జి మరణశిక్ష విధించాడు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ శిక్షను ఖాయపరచిన మీదట నిందితులను సికింద్రాబాదు జిల్లా జైలులో ఈనెల 11 వ తేదీన ఉరితీశారు.

ఆర్.టి.సి. బస్సు కండక్టరు, డ్రైవరులపై దౌర్జన్యం

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఖమ్మంలో యీనెల 10వ తేదీన కొంతమంది ప్రయాణికులు ఆర్. టి. సి. బస్సుకండక్టరు అబ్దుల్ వలీని, డ్రైవర్ కె.యం. స్వామిదాసును గాయపరిచినట్లు యీరోజున యిక్కడకువార్త చేరింది.

ప్రయాణికులకు బస్సు నిబ్బందికి మధ్య వచ్చిన తగాదా కారణముగా ప్రయాణికులు కండక్టరు వద్దనున్న డబ్బు పెట్టెను బయటకు పారవేశారని, గాయపడ్డ డ్రైవరును చికిత్స నిమిత్తము ఆస్పత్రిలో చేర్చినట్లున్నూ తెలుస్తున్నది.

ఖమ్మం స్థానిక పోలీసు ఉద్యోగులు యీ సంఘటన జరిగినపుడు బస్ నిబ్బందికి సాయపడలేదని ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నిబ్బంది సంఘ ప్రతినిధి వెల్లడించారు. ఈ సంఘటనను గురించి ఆర్. టి. సి. నిబ్బంది సంఘమే ఇన్నాళ్ళధికారులకు నివేదిస్తుందని ఆయన అన్నారు.

భారత జాతీయాదాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

భారత జాతీయ ఆదాయం 1959-60లో రు 11760 కోట్లు 1958-59లో రు. 11650 కోట్లు ఉన్నదనిఅంచనా వేయబడినది. రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరమగు 1955-56లో జాతీయాదాయం రు 10480 కోట్లు ఉండెను. ఈ జాతీయాదాయం 1948-49 ధరల ప్రాతిపదికపై లెక్కవేయబడినది.

ఇక వ్యక్తి సగటు ఆదాయం 1959-6 లో రు 291 6 అని 1958-59లో రు. 292 6 అని 1955-56 లో రు. 273 6 అని లెక్క కట్టబడినది

సాయుధ పాకిస్తానీలచే ఆర్గురు భారత జాలర్ల అపహరణ

కలకత్తా, ఏప్రిల్ 19

మూర్షిదాబాద్ జిల్లా జాలంగి పోలీస్‌స్టేషన్ అధీన ప్రాంతంలోన పద్మానది తీరాన సాయుధ పాకిస్తానీ పోలీసులు ఆరుగురు భారతీయ జాలరులను ఎత్తుకుపోయారు. ఏప్రిల్ 16 ని యీ సంఘటన జరిగింది.

పాకిస్తానీ సాయుధులు ఒక బోటులో వచ్చి జాలరులను చంపుతామని భయపెట్టి బోటులో తమ ప్రాంతంలోకి తీసుకుపోయారు వారికి చెందిన రు. 800 విలువైన బెస్త పరికరాలు వారి బోట్లు కూడా స్వాధీన పరుచుకోబడ్డాయి.

ఈ సంఘటనపై ఆక్షేపణ పంపబడింది.

కేంద్ర నిర్వహణలో సున్నిత పరికరాల ఫ్యాక్టరీ

స్థల నిర్ణయ సంఘంచే సనత్‌నగర్, పటన్‌చేరు, కూకట్‌పల్లి సందర్శన

హైదరాబాదు, ఏప్రిల్ 19

సున్నిత పరికరాల కర్మాగారాన్ని నెలకొల్పే నిమిత్తం స్థలనిర్ణయం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం నిన్న నగరంలోని సనత్‌నగర్ పారిశ్రామిక వాడను, పటన్ చేరును, కూకట్ పల్లిని సందర్శించింది.

ఈ సంఘంలో రష్యా నిపుణులు కూడా ఉన్నారు వీరంతా గతరాత్రే బెంగుళూరు వెళ్ళారు.

కేంద్రం ఆధ్వర్యాన ప్రభుత్వ పరిశ్రమగా యీ సున్నిత పరికరాల కర్మాగారం ఏర్పాటవుతుంది. దీనికై స్థలనిర్ణయానికి యీ సంఘం దేశమంతటా పర్యటిస్తున్నది. ఈ కర్మాగారానికై 5 కోట్లు వ్యయమౌతుంది.

నేడీ విషయాన్ని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

భారీ విద్యుత్పరికరాల కర్మాగారం స్థాపన విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డితో పత్ర వ్యవహారం నడుపుతున్నదని ఆ ప్రతినిధి అన్నారు. ఈ పరిశ్రమను రెండుగా విభజించి ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాల్లో ఏర్పాటుచేసే విషయమై అధికారపూర్వకమైన సమాచారమేమీ రాష్ట్రానికి తెలియదని కూడా ఆయన అన్నారు.

అద్దె-కొనుగోలు పద్ధతిపై యంత్రాల సరఫరా

జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషనుచే నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

చిన్నతరహా పరిశ్రమలకు అద్దె కొనుగోలు పద్ధతిపై యంత్రాల సరఫరా నిబంధనలను జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషను సడలించింది. అద్దె-కొనుగోలు పద్ధతి క్రింద యంత్రాలు కోరేవారు ధరావతు క్రింద చెల్లించవలసిన బయానా సొమ్ము శాతం తగ్గించబడింది. వారు కోరే యంత్రి పరికరాల విలువ రు. 50,000 లోపువుంటే ఆ విలువలో నూటికి 10 వంతులు మాత్రమే దరఖాస్తుదారులు బయానాగా చెల్లించాలి. ఇప్పటి వరకూ నూటికి 20 వంతులు చెల్లించవలసి వుంది. ఆ పరికరాల విలువ రు. 50,000 మించి నూటికి చెల్లించాలి. అయితే, ఆ 20 వంతులలో 5 వంతులు నగదు రూపములోనూ, మిగతా 15 వంతులకు బ్యాంకు హామీ యివ్వవచ్చును ఆ బ్యాంకు హామీ మొత్తము యంత్రాల బట్వాడా సమయములో నగదు క్రింద మార్చుకోడానికి వీలుగా వుండాలి. యంత్రాల బట్వాడా కాలము ఎక్కువగా వున్న సందర్భాలలో బయానా సొమ్ము రెండు సమానవాయిదాలలో యివ్వవచ్చును. కొన్ని నిర్ణీత పరిశ్రమలకు సహాయ పరికరాలను, విడిభాగాలనూ ఉత్పత్తి చేసే యూనిట్లకు 10 లక్షల రూపాయల వరకూ విలువగల పరికరాలను సరఫరా చేయడానికి నిర్ణయించబడింది. ఈ సహాయ పరిశ్రమలకు యంత్రాల సరఫరాకు చెల్లించే బయానా సొమ్ముకు ప్రత్యేక మినహాయింపు సౌకర్యం వుంది. ప్రయివేటు రంగములో పరిశ్రమల సహాయక యూనిట్లు 50,000 రూపాయలకు పైబడి విలువగల యంత్రి పరికరాలు కోరేట్లయితే మామూలుగా చెల్లించే బయానా మొత్తంలో మూడింట రెండు వంతులు చెల్లిస్తే చాలు. పబ్లిక్ రంగములోని అట్టి యూనిట్లకు అవసరమయ్యే పరికరాల విలువ 5 వేల నుంచి 1 లక్ష రూపాయలలోపు అయితే బయానా సొమ్ము 5,000 రూపాయలు, 1 లక్షకు మించివుంటే 5 శాతం చెల్లించాలి.

క్యూబా విప్లవకారులపై రష్యన్ టాంకులు, విమానాలప్రయోగం

కాస్ట్రో వ్యతిరేక దళాల పురోగమనం ప్రచారం చేయబడినంతగా లేదట

మియామి, ఏప్రిల్ 19

కాస్ట్రో వ్యతిరేక విప్లవకారుల దళాలపై రష్యాటాంకులు మిగ్ ఫైటర్ విమానాలతో క్యూబాప్రభుత్వం దాడుల జరిపిందని ఐనా "విముక్తప్రాంతం" తీవ్రగతిన పెరుగుతున్నదని తిరుగుబాటుదారుల వర్గాలు సూచిస్తున్నాయి.

న్యూయార్క్‌లోని క్యూబన్ రెవల్యూషనరీ కౌన్సిల్ విడుదల చేసిన ప్రకటనలో మిగ్‌ఫైటర్లు భారీటాంకులు తిరుగుబాటుదారుల ఔషధాలు యితర సామగ్రిని చాలాభాగం ధ్వంసంచేశాయని అయినా రైతులు కార్మికులుఇతరవర్గాలు కాస్ట్రో వ్యతిరేక ఉద్యమానికితోడ్పడుతున్నారని తెలుపబడినది

క్యూబా రాజధాని హవానాకు తిరుగుబాటుదార్లు 70 మైళ్ళ దూరంలో ఉన్నారని ఒక విమానాశ్రయం స్వాధీనపరచుకోబడినదని ఒక క్యూబన్ నావీ ఫ్రిగెట్ పైన్స్ దీవి వద్ద సముద్రంలో మునిగి పోతున్నదని రేడియో సమాచారం ద్వారా వెల్లడయినది. కాస్ట్రో వ్యతిరేక దళాబలం వాల్లువందలకన్నాఎక్కువలేదని నిపుణుల అంచనా.

ఒకయు.ఎస్. విమానం కూల్చివేత

గతరాత్రిహవానాపైతిరుగుబాటుదారుల విమానం బాంబుల వేసిందని ఐతే దక్షిణక్యూబాలో పోరాడుతున్న తిరుగుబాటుదారుల సైన్యం స్థితి ఎలాఉన్నదో తెలియడంలేదని చెప్పబడుతున్నది.

దక్షిణ సెంట్రల్ క్యూబాలో అమెరికన్ పౌరునిచేనడుపబడిన యు ఎస్. విమానంకూలగొట్టబడినదని హవానా రేడియో ప్రకటించినది. ఈరేడియోలో పైలెట్ పేరు అతని సోషల్ సెక్యూరిటీ కార్డునెంబర్ చెప్పబడినవి తొమ్మిదిమందిఐరోపియన్‌లుప్రభుత్వ వ్యతిరేక చర్యలు జరిపినందుకు కాల్చి చంపబడినారని పలువురు అమెరికన్ కరస్పాండెంట్లు హవానాలో అరెస్టులో ఉంచబడినారని తెలుస్తున్నది హవానాపై వేయబడిన బాంబులవల్ల ముగ్గురు మరణించారట.

నేడు క్యూబా ప్రభుత్వం నాల్గు విప్లవకారుల విమానాల కూలగొట్టినదట. ఈదాడిప్రారంభమైనప్పటినుండి ఇప్పటివరకు 9 విప్లవకారుల విమానాలు కూలగొట్టబడినవని తెలుపబడినది. హవానాపై మూడువిమానాలు దాడిచేశాయట క్యూబాలో పలువురు అనుమానితులు ప్రభుత్వంచే అరెస్టుచేయబడినారు.

ప్రధాని నెహ్రూతో సుస్లోవ్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

సోవియటు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మిఖేల్ సుస్లోవ్ నేడు ప్రధాని నెహ్రూను కలిశారు. వీరి సమావేశం 40 నిముషాల సేపు జరిగింది. అంతర్జాతీయ సమస్యలు ప్రధానముగా క్యూబా లావోస్ సమస్యల చర్చించారని తెలుస్తున్నది

డ్రిల్లింగ్ యంత్రాలలో రాష్ట్రంలో గనుల సర్వే

ఆంధ్ర ప్రదేశ్ గనుల అభివృద్ధి సంస్థ సంకలనం

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఆంధ్ర ప్రదేశ్ గనుల అభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని ఖనిజసంపత్తిని సర్వే చేయడానికి డ్రిల్లింగ్ యంత్రాలను తెప్పించుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

గనులలో సంపత్తిఉందే లోతును తెలుసుకొనుటకు వీలైన డ్రిల్లింగ్ యంత్రాలను ఖరీదుచేయుటకు ఒక ప్రకటన పత్రికలకు యివ్వటం జరిగిందని సంస్థ ప్రతినిధి వెల్లడించారు. వస్తుతానికి గనుల సన్నింటిని పరిశీలన చేయుటం జరుగదని గతంలో కొంత వరకు పరిశీలనలు జరిగిన గనుల ప్రాంతాలలో యిప్పుడు వీటిలో సర్వే చేయటం జరుగుతుందని ఆయన అన్నారు.

కార్పొరేషన్ జరిపిన యిటీవలి సమావేశంలో గనులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించటం జరిగిందని వాటిలో గనుల తవ్వకం గనులలో లభ్యమయ్యే వస్తువుల వాణిజ్యం ఖనిజ సంపత్తి అభివృద్ధికి చెందిన విషయాలుచేరి వున్నాయని ఆయన అన్నారు

కార్పొరేషన్ మొదటి గనులలో లభ్యమయ్యే వివిధసంపత్తులనాణ్యము వాటి పరిమాణములను గురించి భోగట్టా సేకరించుటకే యీ పరికరాలు అవసరమై వున్నవని ఆ ప్రతినిధి వివరించారు.

బెస్తలకేంద్రసహకార సంస్థల యేర్పాటు

తెలంగాణా-ఆంధ్ర ప్రాంతాలలో

హైదరాబాద్, ఏప్రిల్ 19

రాష్ట్రంలోని ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలో విడివిడిగా రూ. 6 లక్షలు మూలధనంతో బెస్తల కేంద్రీ సహకార సంస్థలు నెలకొల్పడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది తెలంగాణా ప్రాంత సంస్థకు ఒక లక్ష రూపాయలు ఆంధ్ర ప్రాంతపు సంస్థకు 2 లక్షల రూపాలు వడ్డీలేకుండా ఋణం మంజూరు చేస్తూ సామగ్రి మొదలయినవి సమకూర్చుకొనుటకు రూపాయలు విడివిడిగా 10 వేలు సబ్సిడీగా యివ్వడానికి అంగీకరించింది.

కొత్తగానెలకొల్పబడే యీ కేంద్ర సంస్థలు రాష్ట్రంలో చేపల పరిశ్రమ వాణిజ్యవిషయాలను పరిశీలించి వాటి అభ్యున్నతికి కృషిచేసే ఆర్థిక సహాయాన్ని సమకూర్చే వ్యవస్థగా రూపొందుతాయి. చెరువులు నదులు చేపలు పట్టేందుకు గాను కేంద్రీ సంస్థలకు అనుబంధంచేయబడ్డ శాఖాసంస్థలు కౌలుకు తీసుకొంటాయి. యీవృత్తికి సంబంధించిన వ్యవహారాలను దీనికి చెందినవారి స్థితిగతులను మెరుగు పరిచేందుకు కృషి చేస్తాయి.

తెలంగాణా ప్రాంతంలో వున్న 25 వేల చెరువులలో వార్షికంగా 8 లక్షల రూపాయలు ఆదాయాన్ని సమకూర్చుకలిగే చేపలు వున్నాయని తెలుస్తున్నది.

ఈ కేంద్ర సంస్థలకు చెందిన మూలధనంలో 50 శాతం రాష్ట్రప్రభుత్వ వాటాలుంటాయి.

ఒరిస్సా ఎన్నికలు స్వతంత్రపార్టీ నిర్ణయం

మద్రాసు, ఏప్రిల్ 19

వచ్చే జూన్‌లో ఒరిస్సాలో జరుగనున్న మధ్యాంతరఎన్నికలలో పాల్గొనకుండా ఉండటానికి స్వతంత్రపార్టీ నిర్ణయించింది-

గణతంత్ర పరిషత్తుకు ఈ ఎన్నికలలో గెల్చే అవకాశాన్నిచ్చుటకు స్వతంత్రపార్టీ నిర్ణయాన్ని తీసుకున్నదనిప్రకటించబడినది.

సిక్కింలో సైన్యం ఏర్పాటు

భారత ప్రభుత్వంచే ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

హోంగార్డుల స్థానాలో స్థానికులచే సైనికదళ నిర్మాణ ప్రతిపాదన సిక్కిం ప్రభుత్వము చేసినదని భారత ప్రభుత్వము దీనిని పరిశీలిస్తున్నటుల నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

ఈ ప్రతిపాదన పరిశీలన అనంతరం నిర్ణయము తీసుకొనబడగలదు. సిక్కిం రక్షణకు ఇట్టిదళ నిర్మాణం అవసరమని అక్కడ ప్రభుత్వము భావిస్తున్నదని ప్రధాని నెహ్రూ సూచించారు.

సర్వోదయ ఉద్యమ లక్ష్యాలు ఉత్తమమైనవి

ఉద్యమవిధానాలతో ఏకీభవించ లేకపోయినా వానివిలువ అధికమని ప్రధానినెహ్రూ

సర్వోదయపురం, ఏప్రిల్ 19

సర్వోదయ ఉద్యమ పథాన వెలువరించబడే కొన్ని అభిప్రాయాలతో తాము ఏకీభవించ లేకున్నా ఉద్యమానికి తగు విలువఉన్నదని తాము విశ్వసిస్తున్నటుల ప్రధాని నెహ్రూఅఖిల భారత సర్వోదయ సమ్మేళనానికి పంపిన సందేశంలో పేర్కొన్నారు.

తాముగూడా ఈ సమ్మేళనంలో పాల్గొనదలచామని కాని ఇతర పనుల ఒత్తిడులవల్ల రాలేకపోయామని తమ విచారాన్ని వ్యక్తం చేశారు నెహ్రూ

ప్రభుత్వం అనుసరించే కొన్ని విధానాలకు సర్వోదయ విధానాలు సరిపోకపోయినా ఆ విధానాలు పెక్కురీతుల ఆకర్షకంగా ఉన్నాయని సర్వోదయ లక్ష్యాన్ని బాగా వివరించి ప్రచారం చేయవలసి ఉన్నదని ఈ విధంగా మన అభిప్రాయాలు ఆలోచనలకు రూపు రేఖలు దిద్దుకొనడంలో తోడ్పడగలదని శ్రీ నెహ్రూ ఆశించారు.

భారతదేశం పెక్కుక్లిష్టమైన గురుతర మైన సమస్యల ఎదుర్కొంటున్నది. ఈ సమస్యలను అన్ని దృక్కోణాలనుండి పరిశీలించి చర్చించవలెను. సర్వోదయంలోని ప్రాతిపదిక సూత్రాలు మనం విస్మరింపరానివి అని ప్రధాని తమ సందేశంలో పేర్కొన్నారు.

బిహార్ మంత్రివర్గ విస్తరణ

ఒక మంత్రి, నల్గురు డిప్యూటీ మంత్రుల ప్రమాణస్వీకారం

పాట్నా, ఏప్రిల్ 19

బిహార్ ప్రభుత్వ మంత్రిగా శ్రీజనరామన్ మిశ్రా, ఉపమంత్రులుగా లలితేశ్వర ప్రసాద్‌సాహి, సహదేవ మహతో, నవల్ కిశోర్‌సింగ్, ముంగేరీలాల్‌లు నేడు రాజభవన్ లో ప్రమాణస్వీకారం చేశారు.

వీరితో బిహార్ మంత్రిమండలిలో మంత్రులసంఖ్య 9 కి, డిప్యూటీ మంత్రుల సంఖ్య 14 కు పెరిగింది.

కళింగ ఎయిర్‌లైన్స్

లోకసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

నేఫా నాగాలాండ్ ప్రాంతాలకు విమానాలద్వారా ఆహారపదార్థాలను ఇతర అవసర సామగ్రిని సరఫరా చేసేందుకై ప్రభుత్వము కళింగ ఎయిర్‌లైన్స్‌కు కాంట్రాక్టు ఇవ్వడముపై నేడు లోకసభలో పలువురు సభ్యులు విమర్శించారు. ఈ ఎయిర్ లైన్స్‌కారు తృప్తికరంగా పనిచేయడము లేదని ఎయిర్‌క్రాఫ్ట్ నిబంధనల పెక్కుమార్లు ఉల్లంఘించినదని శ్రీమతి రేణు చక్రవర్తి ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధి

హైదరాబాదు, ఏప్రిల్ 19

శ్రీమతి ఇందిరా గాంధి విజయవాడ వెళ్ళుటకై ఈ నెల 24 వ హైదరాబాదుకు వస్తున్నది.

టాగూరు శత జయంతి ఉత్సవాలు

లాస్ ఏంజలెస్‌లో పెద్ద కార్యక్రమం

లాస్ ఏంజలెస్, ఏప్రిల్ 19

ఈ నగరంలో టాగూర్ శత జయంతి వారోత్సవాలు, సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీలో మే 6 సాయంత్రం జరిగే ఒక పెద్ద ఉత్సవంతో సమాప్తమవుతవి.

అధునిక భారత దేశాన్ని అమెరికన్లకు పరిచయం చేయటానికి కృషి చేస్తున్న లాస్ ఏంజలెస్ లోని ఇండియా-అమెరికా కల్చరల్ అసోసియేషన్ సదరన్ కాలిఫోర్నియాకి చెందిన ఇండియన్ - అమెరికన్ స్టూడెంట్స్ అసోసియేషన్ అనే రెండు సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నవి.

లాస్ ఏంజెలెస్ మేయర్ వారిస్ పూల్సన్ మే 1 నుంచి 6 దాకా "టాగోర్ వారోత్సవం"గా ప్రకటిస్తూ చేసిన విజ్ఞప్తి ననుసరించి జరిగే కార్యక్రమాలలో ఈ లాస్ ఏంజలెస్ కార్యక్రమం తలమానికం కాగలదు.

ఈ కార్యక్రమంలో టాగోర్ బెంగాలీలో వ్రాసిన గేయాలను పాడుతారు టాగోర్ కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ దస్తర్ జోస్ తన అనుభవాలను గురించి ప్రసంగిస్తారు. "గీతాంజలి" ఆధారంగా సుశీల జనదాస్ నాట్యం చేస్తారు. శ్రీమతి విలియన్ తిండ్ గీతాంజలి గీతాలు పాడుతారు. సదరన్ కాలిఫోర్నియా వేదాంత సొసైటికి చెందిన స్వామి వందనానందకూడా ఈ ఉత్సవాలో పాల్గొంటారు.

వారంరోజులు జరిగే ఈ ఉత్సవాలలో ఇండియన్ అమెరికన్ కల్చరల్ అసోసియేషన్ వారు టాగోరు ఛాయాచిత్రాన్ని మేయరు పూల్సన్‌కి బహూకరించాలనుకుంటున్నారు స్థానిక రేడియో టెలివిజన్‌లలో టాగోర్ రచనలను గురించి గోష్ఠులు జరుపుతారు.

రు. 6 కోట్లమేరకు సన్ను మినహాయింపులు

ఆర్థికబిల్లు ప్రతిపాదన సమయంలో శ్రీ దేశాయి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

రు. 6.4 కోట్ల మేరకు కేంద్రీ ఆర్థిక మంత్రి శ్రీ మురారీదేశాయి వివిధ పన్నులలో మినహాయింపు ప్రకటించాడు.

ఆర్థిక బిల్లును ప్రతిపాదిస్తూ ఈ నష్టములో కొంతభాగము కొత్త ఎగైనజు పన్నుల వల్ల పూడింపబడగలదని శ్రీ దేశాయి తెలియజేశారు.

పన్ను మినహాయింపులు చవకరకం కాఫీ, న్యూస్ ప్రింటు, కాటన్ రాయాన్ నిల్కువస్త్రాల ఉత్పత్తిచేసే మరమగ్గాలు ఆటోమేటిక్ మొగ్గాలు ఉత్పత్తిచేసే వస్త్రాలు గాజు సామగ్రి పింగాణి సామగ్రి రాగి, రాగిపూత సామగ్రి, ఉన్ననూలుపై చేయబడినవి.

బోనస్ షేర్లపై పన్నును రద్దు చేయాల్సిన అవసరం తనకు కన్పించలేదన్నారు శ్రీ దేశాయి.

అధికారులు, సమితుల అధ్యక్షుల సమావేశం

ఆయాసమస్యల పరిష్కారానికై ముఖ్య మంత్రి సూచన

సర్వోదయపురం, ఏప్రిల్ 19

పంచాయతీ సమితులు నిరాటంకంగా నడవడానికి అనువుగా ఏవైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్నిచర్యలూ తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ సమ్మేళనం తుది సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సమ్మేళనం 18 వ సర్వోదయ సమ్మేళనాంతర్భాగంగా జరిగింది.

పాకిస్తాన్‌కు యు. ఎస్. అప్పు

కరాచి, ఏప్రిల్ 19

రైల్వే సామగ్రిని కొనుక్కొనేందుకు పాకిస్తాన్‌కు యునైటెడ్‌స్టేట్సు ప్రభుత్వము 8 5 మిలియన్ డాలర్ల ఋణాన్ని ఇస్తున్నది. ఇంతకు క్రితం పాకిస్తాన్ రైల్వే అభివృద్ధికి యు ఎస్. ప్రభుత్వము 81.1 మిలియన్ డాలర్ల అప్పు ఇచ్చింది.

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో ఆంధ్ర ప్రదేశ్ అన్ని రాష్ట్రాల కన్న ముందంజవేసిందని అలాగే అన్ని అభివృద్ధి రంగాల్లోనూ ముందంజవేయాలని సంకల్పిస్తున్నదనీ శ్రీ సంజీవయ్య అన్నారు. తమ సమస్యల పరిష్కారానికై అధికారులు, సమితి అధ్యక్షుల సమావేశం సాధ్యమైనంత త్వరలో ఏర్పాటుచేయడం అవసరమని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో కేంద్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్.కె. దే ప్రసంగిస్తూగ్రామాల్లోనిరుపయుక్తంగా ఉన్న సంపత్తి అంతా వినియోగానికి రావాలనీ ధనవంతుల ధనం, పేదల శ్రమశక్తి అన్నీ యీ అభివృద్ధికృషికి వినియోగంకావాలనీ అన్నారు. ప్రతి కార్యక్రమానికీ ప్రభుత్వ గ్రాంట్లు, ఋణాలమీద ఆధారపడరాదు. అందువల్ల ప్రభుత్వం ఆర్థిక సంపాదనకై అదనపు పన్నులు విధించాల్సి వస్తుంది. దానితో ద్రవ్యోల్బణం పెరుగుతుంది అని శ్రీ దే అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రైతాంగం అధికోత్పత్తికి పూనుకోవాల్సిందిగా శ్రీ దే కోరారు.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
పరిసు,తారుబన,జంగుల,టిస్సు,చీరలు
రూ॥ 100 మొదలు,500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల,పట్టు,శిల్కు,నూలు,చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరని విజ్ఞప్తి

NN నీలకంఠం సర్సిములు
సిల్కు చీరెల బట్టల డుకాణం
ముత్యాల బజార్, హైదరాబాద్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సిబ్బంది గ్రీవెన్సెస్ కమిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 19

ముగ్గురు సూపరింటెండింగ్ ఇంజనీర్లు, నంధేమము పర్సనల్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్‌లతో కూడిన గ్రీవెన్సెస్ కమిటీని నియమించుటకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు మజ్దూరు సిబ్బంది సంఘ త్రైవత్సర సమావేశములో నిర్ణయము తీసుకోబడింది. యేరోజు కారోజు యెదురయ్యే నిత్య ఇబ్బందులను పరిశీలించి వాటిని సర్దుబాటు చేయడానికి వెంకొకసారి యీ సంఘము సమావేశము కావాలని సూచన చేయబడినది.

వర్కుచార్జుడు సిబ్బంది ఉద్యోగాలను భాయముచేస్తూ 1958 ఏప్రిల్ 1వ తేదీకి ముందు యీ తరగతిలో నియుక్తులైన వారికి జీతాల స్కేళ్ళను వర్తింప చేయాలని శాశ్వాతికంగా రూ. 6 లు కరువు భత్యము పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేయబడినవి. ఈ సిఫార్సులను 3 మాసాల లోపల అమలు పర్చాలని పరిస్థితులను పరిశీలించడానికి త్రైవత్సర సంఘము మూడుమాసాల తరువాత సమావేశము కావాలని సమావేశములో నిర్ణయము తీసుకోబడింది.

పి. డబ్ల్యు. డి. శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జాఫర్ అలీ, లేబర్ కమిషనర్ శ్రీ ఇ. వి. రాంరెడ్డి తదితర అధికారులు, ప్రాజెక్టు అధికార్ల తరపున సమావేశములో ప్రాతినిధ్యము వహించారు. శాసన సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ టి. అంజయ్య, సి. డి. జానన్, శ్రీ ఫ్రాన్సిస్ సిబ్బంది తరపున దీనిలో పాల్గొన్నారు.

వీరేశలింగకవి జన్మదినోత్సవము

పామర్రు, ఏప్రిల్ 19

శ్రీదత్తాత్రేయ విద్యాలయంలో భారతీ సమితి ఆధ్వర్యమున శ్రీకందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినోత్సవము జరిగింది. శ్రీచాగంటి శరభయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి శార్దూలరావు, టి. వీరాంజనేయులు వీరేశలింగం పంతులు సంఘసంస్కారమును భాషాసేవను గురించి ప్రసంగించారు.

రు. 1,00,000

గెలవండి!

హెచ్. ఆర్. నిక్కిమ్ లేక కె. సి ఒరిస్సా లాటరీలో మీ అదృష్టమును పరీక్షించుకోండి.

టికెట్ వెల రు. 1/- మాత్రమే

నేడే కొనండి ఆఖరి తేదీ వరకు వేచియుండ నవసరములేదు.

హెచ్. ఆర. నిక్కిమ్

ముగింపు తేదీ: 22-4-61

డ్రా: 20-5-61

కె. సి. ఒరిస్సా ముగింపు 9-5-61

డ్రా తేది. 11-6-61

19 టికెట్లు పుస్తకము రు 12/-

4 పుస్తకముల వెల రు. 40/-

పోస్టేజి 15 న. పై. అదనము

విశ్వాసముంచి కొనండి బహుమతి పొందండి.

ఫ్యాన్సీ డ్రెసెస్

రాయల్ హోటల్ బిల్డింగ్స్

నాంపల్లి, రైల్వే స్టేషన్ ఎదుట

హైదరాబాద్.

ప్రకటన

ఇందు మూలముగా ప్రకటన చేయడం యేమనగా మా అన్నగారైన శ్రీయుత చింతలపణి నారాయణరెడ్డి వ॥ వెంకటరెడ్డి సా॥ మ॥ మడిపల్లి, తాలుకా వరంగల్ తన తృతీయ కుమారుడైన శ్రీ చింతలపణి సుదర్శన్ రెడ్డి వివాహ సందర్భములో ఆహ్వాన పత్రికలు చూడగా నాకు ఆశ్చర్యం కలిగెను. శ్రీ సుదర్శన్ రెడ్డి గారు నా దత్తత పుత్రుడుగా మా అన్నగారు వివాహ శుభ పత్రికలలో పేర్కొన్నారు. యిది శుద్ధ అబద్ధము. శ్రీ సుదర్శన్ రెడ్డి గారిని నేను ఎప్పుడూ దత్తత తీసుకోలేదు. ఆయన నా దత్త పుత్రుడు కాడు. శ్రీ యుతులు నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి గారలు నా ఆస్తిని అపహరించడానికి చేసిన కుట్రతప్ప మరి ఏమీ లేదు. కావున యిందు మూలముగ శ్రీయుతులు నారాయణరెడ్డి వ॥ సుదర్శన్ రెడ్డి గార్లకు మరియు ఇతరులకు తెల్యుటకు ఈ ప్రకటన చేస్తున్నాను.

ఇట్లు

చింతలపణి నరసింహారెడ్డి,

వ॥ వెంకటరెడ్డి

సా॥ మ॥ మడిపల్లి,

P.O. మడిపల్లి, తా॥ వరంగల్.

తేది: 18/4/61.

ప్లవ సం॥ వైశాఖ శు॥ పంచమి ఉ. 10-4 మృగశిర ఉ. 10-13 రా. 8. 7-31 మ॥ 9-16 వరకు శ్రీ జగద్గురు శంకరాచార్య జయంతి (శాలివాహన శకము: 30-1-1883) 20-4-1961 గురువారము

"మనమునకు సుఖము గోరెడు జనులకు నర్థ క్రియా విశారద భంగుల్ పొనుపడ విడిచి భరము లే కునికియ యూహించి చూడ నుర వెబ్బ గిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35240

20 ఏప్రిల్ 1961

గురువారము

క్యూబా సంఘటన

ప్రపంచంలో నిజంగా శాంతి వాదులున్నారా? శాంతిని పెదవులపై ఉచ్చరిస్తూ సర్వ ప్రపంచ మారణహోమాన్ని హృదయంలో ఆశిస్తున్న గోముఖ వ్యాఘ్రాలే యీనాడు అధికమౌతున్నవా? యుద్ధమంటే యితరులకు భీతావహం కలిగించే యెత్తుగడలకై ప్రచారాన్ని, విజ్ఞానాన్ని, సారస్వతాన్నీ, శాస్త్రీయాంశాలనూ- జగత్తులోని యావత్తునూ- వినియోగించుకుంటూతమసాయుధీకరణ కృషిని - ఈ కృషిని కృషిగా పేర్కొనేకన్న కుట్రగా పేర్కొంటే కొంత సమంజసమేమో- సాగించు నే జంబుకాలే ప్రపంచ రాజకీయాలనీ నాడు నడిపిస్తున్నాయా? ప్రాచీన విశ్వాసాల నాధార పరచుకొని ఆలోచించేవారైనా నవీన భావుకులైనా యీ కృతిని శాంతి ప్రకటనలను సహించి ఎన్నాళ్ళు తమభూతల స్వర్గాలను అధఃపాతాళాలు కావించుకుంటూ యీ ఎత్తుగడల మధ్య ఆత్మాహుతి కావించుకోవాలి?

ఈ ప్రశ్నలన్నింటికీ అనుక్షణము జవాబు దొరుకుతున్నట్లే దొరుకుతూ అగాధమైన భయభ్రాంతు లావహిస్తున్నాయి. ప్రపంచశాంతి 'చేజిక్కినట్టు జిక్కి జారిపోయె' నన్నట్లుంటున్నది. నిరాయుధీకరణ సంప్రదింపులొక వంక సాగుతూనే, ప్రపంచ మారణ హోమానికి మార్గాలు వెదుకబడుతున్నాయి.

క్యూబా సంఘటనలు విన్న పిమ్మట హృదయంలో యింత కన్న వేరే ఆక్రోశం ధ్వనించదు అగ్రరాజ్యాలు పరస్పరారోపణల కోసం చూపుతున్న చాకచక్యం, పరస్పర భీతావహ కల్పనకు గాను చేస్తున్న ప్రయత్నం హృదయ పూర్వకంగా శాంతి స్థాపనకోసం చేస్తున్నట్లు కనిపించదు. కాని అటు అమెరికా, ఇటు రష్యా తామే శాంతికాముకుల మన్నట్లు అమాయిక ప్రపంచాన్ని మోసగించడానికి ఇంకా పూనుకుంటూనే ఉన్నాయి. లేకపోతే, క్యూబామీద దండయాత్రి వాతావరణం మరో విధంగా వ్యాఖ్యానించుకోడానికి వీలులేనిదవుతుందా?

కమ్యూనిజము, సామ్రాజ్యవాదమూ అను రెండు పదాలు మానవుల్లోని మంచితనాన్ని, సచ్చింతనను మట్టుపెట్టి శాంతి ముసుగు వేసుకొన్న యుద్ధరాక్షసిని సృష్టిస్తున్నాయి. క్యూబాలో విప్లవంజరిగి రెండేళ్లకిత్రం ఫిడల్ కాస్ట్రో ప్రభుత్వం యేర్పడి సాగుతున్నది. అది కొంత రష్యా అనుకూల పద్ధతిని, అమెరికా ప్రతికూల పద్ధతిని అనుసరించడంతో ఆ దేశం మీద కమ్యూనిస్టు మార్కు పడింది. క్యూబాలోకాస్ట్రో ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులున్నట్లు ప్రచారమై దాని ఫలితమే యీ కొత్త విప్లవంగా ప్రపంచానికి చూపదలుస్తున్న అమెరికాను ప్రస్తుత క్యూబాదండయాత్రకు మూలకారణంగా రష్యా ఆరోపిస్తున్నది. క్యూబా దండయాత్రికు స్థావరాలు అమెరికాలో ఉన్న విషయం తెలుస్తూనేఉంది. అయితే అమెరికా తన సహాయ సంపత్తులేమీ యీ దండయాత్ర కందడం లేదంటున్నమాట ఎంత వరకు వాస్తవమో అర్థంకాగల పరిస్థితులు ప్రస్తుత ప్రపంచ రాజకీయాలందు లేవు. ఈ స్థితిలో రష్యా క్యూబాకు సాయంచేస్తానని బహిరంగంగా ప్రకటించడం కూడా అగ్నికాజ్యం పోసినట్లే. క్యూబా సంఘటనల్ని నిరోధించాలని సమితిలో అభ్యర్థించడమే కాక రష్యా ప్రధాని కృశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు కెన్నడీకి ఒక సందేశంపంపి యీ సంఘటనల తీవ్ర పరిణామాల్ని గురించి హెచ్చరించాడు. దానికి జవాబుగా కెన్నడీ అమెరికాజోక్యం ఏమీలేదనీ, కాస్ట్రో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజాస్వామ్యం స్థాపించుకోదలిచిన శక్తులకు అమెరికా సానుభూతి ఉంటుందనీ, క్యూబాలో ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వం యేర్పాటుకు ఎందుకు ప్రయత్నించరాదనీ ఒక పత్రము పంపాడు.

ఈ కథంతా బాగానే ఉంది. అసలు ఒక దేశంలో ఏ రకమైన ప్రభుత్వం ఏర్పాటు కావాలో నిర్ణయించే దేశాలుగా రష్యాకు, అమెరికాకు యీ అధికారం ఎవరిచ్చినట్లు? ప్రపంచములో ఎక్కడ ఏ సంఘటనకైనా యీ రెండు దేశాల ప్రచ్ఛన్నహస్తం పనిచేయడానికిగల ధీమాఏమిటి? ఈమధ్య అంతరిక్షనౌకలో గగారిన్ ప్రయాణంచేసి విజయవంతముగా దిగిరావడం కూడా యీ రెండు దేశాల పరస్పర హెచ్చరికలకు ప్రాతిపదిక అయినదంటే ఇంక యీ అఖండ విశ్వములో రష్యా, అమెరికాలకు ప్రమేయం లేని అణువుఉన్నదా అని అనుమానం కలుగుతున్నది.

ఈ రెండు దేశాల వల్లనే ప్రపంచం అనూహ్యమైన తాపత్రయాలకు, ఆపత్తులకూ ఆలవాల మౌతున్నది. ఈ అగ్రరాజ్యాలు తమ తమ కూటముల ద్వారా ఇతర ప్రపంచ దేశాలను కబళించడానికి అనుక్షణం ఏదో ఒక దేశాన్ని గురించి మొసలి కన్నీళ్లు కార్చడం అలవాటయినది. ఒకప్రక్క కాంగో, మరో ప్రక్క లావోస్ ప్రపంచాన్ని మండించే సమస్యలుగా ఉన్నవి. వాటిలోనూ యీ రెండు అగ్రరాజ్యాల ప్రచ్ఛన్నహస్తమే పని చేస్తున్నది. ఇప్పుడు ఆ సమస్యలను వెనుకకు నెట్టివేసి క్యూబా దండయాత్ర ప్రధాన సమస్య అయినది. ఒక తీవ్రత వెనుక ఒక తీవ్రతను సృష్టిస్తూ ప్రపంచంలో శాంతిని మృగ్యం చేయడానికి పూనుకుంటున్న యీ అగ్రరాజ్యాలు చిన్న చిన్న రాజ్యాలను వేటాడడానికి బయలుదేరిన వేటగాండ్ర వలె ప్రవర్తిస్తున్నాయి.

రష్యా, అమెరికాల శాంతి కామన కేవలం ప్రపంచాధిపత్య కాంక్షకు మారురూపమే అని అన్ని సమస్యలతో పాటు యీ క్యూబా సమస్య కూడా అసందిగ్ధముగా చెప్పుతున్నది. ఇంతకూ ఐక్యరాజ్య సమితి కేవలం అభిప్రాయ వేదికగా మాత్రమే పనిచేస్తూ ప్రపంచ స్థితిగతులను అదుపులో ఉంచుకోజాలని బలహీన సంస్థగా వ్యవహరిస్తుండడమే యీ అనర్థాలకూ, యీ అగ్రరాజ్యాల జంబుక విధానాలకూ మూలము. సమితిని అగ్రరాజ్యాల చేతులలో నుండి తప్పించి స్వల్ప రాజ్యాల అధీనం చేసినప్పుడే యీ ప్రపంచ శాంతి భక్షక పద్ధతులకు స్వస్తి వాచకం పాడడం సాధ్యమౌతుంది. పాము చావకుండా, బడితె విరుగకుండా తీవ్రతనుయథాస్థాయిలో కొనసాగించి ప్రపంచంమీద ఆధిపత్యం చలాయించుదామనుకొనే యీ రష్యా అమెరికాల ధోరణి కాంగో, లావోస్‌లవలెనే క్యూబాను కూడా అపరిష్కృత సమస్యగా మార్చుతుంది. ఇవన్నీ కలిసి ప్రపంచాన్ని యుద్ధాగ్నిలో మాడ్చకుండా అమాయిక ప్రజలు మేల్కొని ఉద్యమించి ప్రపంచ రాజకీయాల నుండి రష్యా, అమెరికాల్ని తరిమివేసే శక్తిని సమీకరించుకోవాలి. అందుకే ప్రార్థించుదాం.

ఇండియా-చైనా సరిహద్దు వివాదానికి మధ్య వర్తిత్వ పరిష్కారం

ఇందుకు దేశంలోని అన్ని పక్షాల నాయకులూ పూనుకోవాలని శ్రీ జయప్రకాశ్

సర్వోదయపురం, ఏప్రిల్ 19

చైనా భారతదేశాల మధ్య వచ్చిన వివాదం మధ్య వర్తులు పరిష్కరించవలసిన వ్యవహారమని నిన్న సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమ అభిప్రాయాన్ని ప్రకటించారు.

18వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనానికి శ్రీ జయప్రకాశ్ నిన్న అధ్యక్షత వహిస్తూ చేసిన ప్రసంగంలో సరిహద్దులు వారివారి స్వంతం చేసుకోడానికి చైనా భారత దేశాలు దాళాలాలు చూపడం ద్వారా తమ హక్కులను భాయంచేసుకోవడంలో అనుసరిస్తున్న పంథాయే వివాద ప్రశ్నగా రూపొందిందని, సరిహద్దుల నాక్రమించుకొనుటతో యిది పరిష్కారం కాజాలదనీ అన్నారు.

ఈ సందర్భంలో యే ఒక రూపరికికి తల ఒగ్గవలసిన పనిలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ సరిహద్దు ప్రాంతాలలో యెవరూ నివసించటం లేదు కనుక యీ ప్రాంతాలు పూర్తిగానిర్మానుష్యములైవున్నందున వీటి విషయంలో ప్రజల జోక్యం యేమీలేదని, మధ్యవర్తిత్వంద్వారా యీ అంశాన్ని పరిష్కరించుకొనడమే మార్గమని చెప్పారు. పరస్పర సంభాషణలు ఉభయదేశాల మధ్య సాగించినప్పటికి యిది పరిష్కారం కాలేదని రెండుదేశాలమధ్య యీ కారణంగా ఒకయుద్ధం జరుగుతుందనేది వూహ కందని విషయమని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

అన్ని పార్టీల నాయకులు సమాలోచనలు జరిపి ఏక విధానమును యీ విషయంలో రూపొందించాలని ఆయన సలహా యిచ్చారు ఈ విధానమనేది వెలుగులోకి వస్తే యిది మధ్యవర్తిత్వం కన్నా ఉత్తమ స్థాయిలో వుండగలదని సమ్మేళన అధ్యక్షులు పేర్కొన్నారు. యేక విధానమును తయారు చేయడానికై, సర్వోదయ సంఘమో, లేక ఆచార్య వినోబా భావేయో బాధ్యత వహించి నాయకుల సమావేశాన్ని యేర్పాటు చేయటం కాగుంటుందని శ్రీ జయప్రకాశ్ సూచించారు. ఈ సూచన ప్రధాని స్వతంత్రాన్ని యే విధముగాను పరిమితము చేయదని ఆయన తన స్వంత నిర్ణయము ప్రకారము వ్యవహరించడానికి వీలుంటుందని, ప్రధాని నెహ్రూ యీప్రతిపాదనకు స్పష్టమైన నిర్వహణకు కార్యక్రమాన్ని సూచించి పార్టీలో అభిప్రాయ భేదము తలెత్తకుండా యీ దేశ సమస్యను పరిష్కరించవచ్చునని ఆయన వివరించారు.

దేశవిభజన 'తెలివి తక్కువచర్య'

ఇండో పాక్ తగాదాలను గురించి శ్రీ జయప్రకాశ్ ప్రస్తావించి భారత దేశాన్ని విభజించటము తెలివితక్కువ పని అన్నారు.

అయినప్పటికీ నిజాయితీతో ఒకరికొకరు సహకరించుకొంటూ ఉభయ దేశాలు మిత్రత్వాన్ని పెంపొందించుకోడానికి నిజాయితీతో కృషి చేయాలన్నారాయన.

ఈ దేశాల మధ్య పరిష్కారము కాకుండా నిలిచిపోయిన సమస్యలు చాలా వున్నాయనీ వీటిలో కాలువ నీటి తగాదా, కాశ్మీర్ సమస్యమున్న గురవి పేర్కొంటూ యీ రెంటిని యీదేశాలు తృప్తికరముగా పరిష్కరించుకోగలవని తాను భావిస్తున్నట్లున్నా సరిహద్దుగాంధీ (ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్) నిర్బంధము విషయములో పాక్ ప్రభుత్వము అనుసరించిన పంథా విచారకరమని జయప్రకాశ్ అన్నారు.

గ్రామదాన భూదానోద్యమం

భూదానోద్యమం గురించి మాట్లాడుతూ దీని గురించి అనేకవిమర్శలు వచ్చాయని అందులో ఒకటి నిర్మాణాత్మకమైనదని శ్రీజయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

దీనివల్ల విశాలమైన భూ సమస్యగాని భూములేని తనానికి చెందిన చిన్న సమస్యగాని తీరనిమాట వాస్తవమేనని శ్రీ జయప్రకాశ్ అంగీకరించారు

భూదాన ఉద్యమము భూములు లేని పేదల సమస్యలు తీర్చిందని యీ ఉద్యమము యేయితర యేజెన్సీచేయజాలని కృషిని యీరంగములో నిర్వహించిందని దీనిశాఖే గ్రామదానమని యిది మహావృక్షపు ఒక ఫలమనీ ఆయన వర్ణించారు.

వింత వాతావరణములో ముసిగి తేలుతున్న భారత దేశములో భూ సమస్యలను పరిష్కరించడం ఎలాగో యీ ఉద్యమము చూపించిందని ఆయన వివరించారు భూసమస్యలను గురించి తాను కూలంకషంగా పరిశీలించిన మీదట గ్రామాలలోని భూములు సమష్టి ఆస్తులుగా రూపొందాలని తద్వారా గ్రామాలు ఆర్థిక, రాజకీయ, సాంఘిక సాంస్కృతిక దృక్పథాలలో ప్రగతి ప్రధాన పురోగమించడానికి వీలేర్పడటమే కాక గ్రామ సమస్యలు వాటంతటవే పరిష్కారం కావడానికి మార్గమేర్పడగలదని తనకు అభిప్రాయము కలిగిందన్నారు.

గ్రామదానం స్వచ్ఛంద కార్యక్రమమని జయప్రకాశ్ చెల్లడించారు. ఇది సామ్యవాదగమ్యస్థానం చేరడానికి రాజమార్గమని భారతదేశంలోని వ్యావసాయిక సామ్యవాదం భూములపై అజమాయిషీచేసే సమాజ ధర్మకర్తృత్వం పేరుతో చలామణి అవుతున్నది. గ్రామదాన ఉద్యమం సక్రమంగా అమలుజరగడానికి ముఖ్యంగా పైవేటు వ్యక్తులనుంచి గ్రామసభల పరమయ్యే భూములు బదిలీ వ్యవహారాలు క్రమబద్ధం చేయడానికి వీలుగా సరియైన చట్టాలను రూపొందించాలని జయప్రకాశ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఇటీవల తటస్థించిన సంఘటనలు దేశంలో జరుగుతున్న యేకీకరణ కార్యక్రమంలో చాలా భాగం పూర్తికాకుండా నిలిచివున్నదని కటువుమార్గాన గుర్తుచేశాయని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

సర్వోదయ యిచ్చే సందేశం ప్రేమపూరితమైనదనీ అంటే సమస్యాపరిష్కారానికి యిది భీతిని కలిగించే సవాల్ అని ఘనంగా జవాబు చెప్పవలసి వుంటుంది. దేశ ప్రజలలో ఐక్యతను సమష్టి ఆదర్శాలను పెంపొందించడానికి, ఉద్రేకపూరితమైన యేకీకరణను నిర్దుబాటు చేయడానికి ప్రేమపూరితమైన యీ శక్తివల్లనే సాధ్యపడుతుందని మరోదానివల్ల ప్రయోజనంలేదని ఆయన తన అంగీకారాన్ని తెలిపారు.

పాకిస్తాన్‌లో నిర్బంధ సహకార సేద్యం

అధికోత్పత్తికై పాక్ ప్రభుత్వ నిర్ణయం

రావల్పిండి, ఏప్రిల్ 19

పాకిస్తాన్‌లో వ్యవసాయోత్పత్తుల్ని అధికము చేసే నిమిత్తం నిర్బంధము గా సహకార సేద్యాన్ని ప్రవేశ పెట్టడానికి పాకిస్తాన్ ప్రభుత్వము నిర్ణయించింది.

నిన్న ఒక విలేఖరుల గోష్ఠిలో పాక్ ఆహార మంత్రి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేక్ యీ విషయాన్ని ప్రకటించాడు.

మొదట తూర్పు పాకిస్తాన్‌లో ఒకటి, పశ్చిమ పాకిస్తాన్‌లో ఒకటి సర్వస్వతంత్ర వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్లు ఏర్పాటవుతాయని పాకిస్తాన్ ఆహారవ్యవసాయ కమిషన్ సిఫార్సుల ప్రకారము యీ కార్పొరేషన్ల ఏర్పాటు సాగుతున్నదనీ షేక్ చెప్పాడు. తదనంతరము దేశమంతటా వ్యవసాయ సహకార సంఘాలేర్పాటుచేసి నిర్బంధ సహకార వ్యవసాయాన్ని అమలు పరచాలని ప్రభుత్వము నిర్ణయించినట్లాయనఅన్నారు.

మొదట్లో ఏర్పాటయ్యే కార్పొరేషన్ల స్థానేసహకార సేద్యసంఘాలు ఆ తరువాత పనిచేస్తాయి.

వేసిన పంటనుబట్టి భూమిశిస్తు వసూలుచేసే పద్ధతిని మానివేసి ప్రస్తుతము భూమి పారాన్ని లెక్కలోకి తీసుకొని స్థిరమైన భూమిశిస్తుఏర్పాటు పద్ధతిని అనుసరించాలని కూడా పాక్ వ్యవసాయ కమిషన్ సిఫార్సు చేసిందట.

ఆంగ్లంలో "యునిలిట్" త్రైమాస పత్రిక

తెలుగుసాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చే ఉద్దేశ్యంతో ఆంధ్ర విశ్వసాహితి ఆంగ్లంలో త్రైమాసికను ప్రచురించుటకు నిశ్చయించింది. ఈ పత్రిక తొలి సంచిక జూలై 1వ తేదీన విడుదల చేయటానికి ఆంధ్ర విశ్వసాహితి కృషి చేస్తున్నది దీని పేరు "యునిలిట్".

న్యూయార్కు టాగోర్ ఉత్సవాలు ప్రారంభం

న్యూయార్కు ఏప్రిల్ 19

న్యూయార్కులో ఏప్రిల్ 19న టాగోర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంట్ కెనెడీ సందేశాలు చదువబడ్డాయి.

ఈ కార్యక్రమంలో అమెరికన్ ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రుడైన కవి రాబర్టుఫ్రాస్టు ముఖ్య వక్తగా ఉండి ప్రసంగించాడు ఆయన "ట్రిబ్యూట్ టుటాగూర్" అనేతనరచనచదివాడు.

ఈఉత్సవంలో "సాట్డే రివ్యూ" పత్రిక ఎడిటర్ నార్మన్ కజిన్స్‌కూడా పాల్గొన్నాడు ఈయన గతజనవరిలో ఇండియావచ్చి బొంబాయిలో జరిగిన వంగ సాహిత్య సదస్సులో పాల్గొన్నారు. ఏషియా సొసైటి ప్రెసిడెంట్ మూడవ జాన్ డి రాకఫెల్లర్ కూడా పాల్గొన్నారు ఈసొసైటీయే యీకార్యక్రమాలు నిర్వహిస్తున్నది. న్యూయార్కులోను, అమెరికాలో ఇంకా ఇతర నగరాలలోనూ మరి అనేకచోట్ల టాగోర్ ఉత్సవ కార్యక్రమాలు ఏర్పాటు అవుతున్నాయి.

ఈ ఏషియా సొసైటి ఏప్రిల్ 18న "టాగోర్ ప్రతిభావ్యుత్పత్తులు" అన్న అంశంమీద ఒక విద్వద్గోష్ఠి ఏషియా హౌస్‌లో జరిపింది. ఇక్కడ టాగోర్ చిత్రపటములు, చిత్రలేఖనాల ప్రదర్శనముగూడా ఏర్పాటైంది.

న్యూయార్కులో టాగోర్ సొసైటి కొన్నాళ్ళ బట్టి వెలవెలా టాగోర్ కవిత తదితర కృతుల సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నది. మే మొదటి వారంలో పెద్ద ఎత్తున టాగోర్ శత జయంతి ఉత్సవాలు జరపటానికి ఏర్పాట్లు చేస్తున్నది.

టాగోర్ సొసైటి భారతవిద్యార్థి సంఘం, ఇంటర్నేషనల్ హౌస్‌లో సంగీత ప్రధాన సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు అవుతున్నది.

అమెరికా న్యూయార్కు కమ్యూనిటీ చర్చిలో ప్రార్థనలుజరుగుతాయి. వీటిని రెవరెండ్ డొనాల్డు హారింగ్టన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంలో రవి కవి రచించిన భక్తి గేయాలు, ఉపనిషత్తుకీర్తనలుపఠిస్తారు

మే 6వ తేదీ సాయంత్రం శత జయంతి ఉత్సవ విందు జరుగుతుంది. దీనికిటాగోర్ సొసైటి, న్యూయార్కులోని ఇండియన్ కాన్సులేట్ ఎవరల్ అధికారులు కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇంకా, ఫిలడెల్ఫియాలో ఆనగరంలోని టాగోర్ సొసైటి, మునిసిపల్ లైబ్రరీలోను, పెన్సిల్వేనియా యూనివర్సిటీలోను ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నది.

షికాగో ఇండియా అసోసియేషన్ సభ్యులు మే 7వతేదీని "ది లాండ్ ఆఫ్ టాగోర్" అనే టాగోర్ నాటక ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు.

ఇకఅటు పసిఫిక్ పోస్టాల్, లాస్ ఏంజలిస్ నగరం మేయర్ నార్రిస్ పోల్సన్ మేనుంచిరాశారు టాగోర్ సప్తాహంగా ప్రకటించారు. కాలిఫోర్నియా గవర్నర్ ఎడ్మండ్ జి బ్రౌన్ లాస్ ఏంజలిస్ ఇండియా అమెరికా కల్చరల్ అసోసియేషన్ వారికి టాగోర్ ఉత్సవాలు జరపటంలో కావలసిన ప్రభుత్వసహాయం యావత్తు ఇస్తామన్నారు.

వాషింగ్టన్ నగరంలో అమెరికన్ (పార్లమెంటు) లైబ్రరీలో టాగోర్ వ్రాతప్రతులు, కృతుల ప్రదర్శనంతో శతజయంతి ఉత్సవాలు ప్రారంభమైనవి.

టాగోర్ బహుముఖ ప్రతిభను అమెరికన్లకు జ్ఞాపకం చేసే ఇటువంటి కార్యక్రమాల్లోమరొకఅంశం 1961లో టాగోర్ రచనల సంకలనాలు ప్రచురణలు మూడు విడుదల జరుగుతున్నవి.

ప్రొఫెసర్ అమీయ చక్రవర్తి కూర్చిన "ది టాగోర్" వీటిలో మొదటిది. దీనిని ఏప్రిల్ 17న మెక్‌మిలన్ కంపెనీవారు విడుదలచేశారు.

మేరిన "టువర్డ్స్ యూనివర్సల్ మ్యాన్" అనే గ్రంథాన్ని టాప్లింజర్ సంస్థ విడుదలచేస్తుంది. ఇందులో 30 టాగోర్ వ్యాసాలున్నాయి. నూరుమందికిపైగా పండితులు ఈ వ్యాసాలను ఎన్నిక చేశారు.

ఈ శరత్కాలంలో గ్రూప్‌ప్రెస్ అనే ప్రచురణసంస్థ సాహిత్య అకాడమీ కార్యదర్శి కృష్ణ కృపలానీ రచించిన టాగోర్ జీవితం గ్రంథాన్ని విడుదలచేస్తుంది.

ఇంతవరకు జరిగిన టాగోర్ కార్యక్రమాల్లో బొంబాయిడైరెక్టర్ కృష్ణపా ప్రదర్శించే టాగోర్ నాటకం, "కింగ్ ఆఫ్ డిడార్క్ చేంబర్" బాగా మెచ్చుకోలు పొందింది. ఫిబ్రవరి 9నుంచి జాన్ హౌస్ థియేటర్‌లో ఇది ఇంకా ప్రదర్శింపబడుతూంది.

కృశ్చేవ్‌కు కెన్నడీ జవాబు:

క్యూబాలో సైనిక జోక్యానికి అమెరికాపూనుకోదు

"మరోదేశం పూనుకుంటే మాత్రం అనుగుణంగా తన బాధ్యతలను నిర్వర్తించక ఊరుకోదు"

వాషింగ్టన్, ఏప్రిల్ 19

క్యూబాలో ఏవిధమైన సైనిక జోక్యానికీ అమెరికా తలపెట్టడంలేదని అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ నిన్న రష్యా ప్రధాని కృశ్చేవ్ పంపిన సందేశానికి జవాబు సందేశాన్ని గతరాత్రే అందజేశాడు. కృశ్చేవ్ సందేశాంగాల్ని తాను జాగ్రత్తగా పరిశీలించానని కూడా కెన్నడీ అన్నాడు.

క్యూబా సంఘటన ఆధారంగా తీసుకొని రష్యా ప్రభుత్వం యితర దేశాలను రెచ్చగొడుతున్నట్లు యింతమాత్రాన తాను భావించడం లేదని కెన్నడీ తన జవాబులో ప్రస్తావించాడు. ప్రపంచ శాంతికి భంగం కలిగే ఏ చర్యకుగాని రష్యా ప్రభుత్వం పూనుకోడానికి వీలులేనిబాధ్యత తమపై ఉన్నదని రష్యా ప్రభుత్వం గుర్తించకపోదని కూడా తాననుకుంటున్నానన్నాడు.

గతరాత్రి కెన్నడీ సందేశానికి విదేశాంగ మంత్రి డీన్ రస్క్ వాషింగ్టన్‌లోని రష్యా రాయబారి మైఖేల్ మెన్షికోవ్‌కు అందజేశాడు. ఆ విమ్మట అందేశం వైట్‌హౌస్‌వద్ద విడుదల చేయబడింది.

క్యూబా సంఘటనల పట్ల మీరు చాలా దురభిప్రాయ పడుతున్నారు అని కెన్నడీ కృశ్చేవ్‌కు పంపిన సందేశంలో తెలిపాడు. క్యూబాలో ప్రజాస్వామ్య సౌకర్యాలు, హక్కులు నిరాకరించబడుతూ కాస్ట్రో ప్రభుత్వం విదేశీ ప్రభావంలో వ్యవహరిస్తుండడాన్ని క్యూబా ప్రజలు సహించలేక పోతున్నారనడానికి స్పష్టమైన నిదర్శనాలున్నాయని కెన్నడీ అన్నాడు

క్యూబాలో దండయాత్రను నిలిపివేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా రష్యా ప్రధాని కృశ్చేవ్ కెన్నడీకి నిన్న సందేశంపంపి క్యూబా తీవ్ర పరిణామాలపై హెచ్చరించి ఉన్న విషయం పాఠకులెరిగినదే.

అంతర్జాతీయ వాతావరణ పరిస్థితుల్ని అభివృద్ధిపరచాలన్న కృశ్చేవ్ అభిప్రాయంతో తానేకీభవిస్తున్నట్లు కెన్నడీ తన సందేశంలో అన్నాడు. ఇందుకై లభించే అవకాశాలపట్ల రష్యా సహకారాన్ని ఆయన అభినందించాడు. ఇందుకు ఉదాహరణలుగా ఆయన లావోస్‌లో సత్వర యుద్ధ విరమణకు, కాంగోలో ఐక్యరాజ్య సమితితో సహకారానికి రష్యా పూనుకోవాలని కెన్నడీ అన్నాడు. అణ్వస్త్ర పరిశోధనల నిరోధానికి ఒప్పందం కుదుర్చుకోడం కూడా సత్వరమే జరిగేట్లు చూడాలన్నాడు

ఈ సందర్భంలో కెన్నడీ కమ్యూనిస్టు విప్లవం తప్పనిసరి అవుతుందన్న చారిత్రక సిద్ధాంత వాదాన్ని ప్రపంచంలోని స్వతంత్ర ప్రజలు అంగీకరించడం లేదన్నాడు. మీ విశ్వాసాలు మీవరకే పరిమితమై మీ వ్యవహారంగానే ఉంటాయి. కాని మీరు ప్రపంచంలో తీసుకొనే చర్యమాత్రం ప్రపంచ వ్యవహారంగా తయార

"ఎంత మెత్తగా, చల్లగా, చక్కగా ఉంది!...ఈ పళంగా నేనే కొని వేసుకుంటే..."

నిజమే, కాని ఇవి కేవలం పురుషులకోసం తయారయినవి. మామూలు మించి తెల్లగా మెరిసిపోతున్న ఈ బిస్కీ కాంకరర్ చొక్కాగుడ్డ; పూలరేకులా మెత్తగా నున్నగా ఉన్న ఈ కాన్సల్ కాటన్ డ్రిల్లు, రెండూ మగవాళ్ల నే. వాళ్లు వేసుకుంటే ఎంత దర్జాగా, కంటికి నదుగుగా సొగసుగా ఉంటుందనీ...పైగా ఈ రెండూ దాలకాలం మన్నుతాయి కూడా-

కాన్సల్ - తెల్ల కాటన్ డ్రిల్లు

కాంకరర్ - చక్కటి పాప్లిన్ చొక్కాగుడ్డ

మీకు కావలసిన బిస్కీగుడ్డలన్నీ అనుమతి పొంది ఈ బోర్డును ప్రదర్శించే బిస్కీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

WE STOCK QUALITY FABRICS

THE BUCKINGHAM & CARNATIC COMPANY LIMITED MADRAS

THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS

THE BUCKINGHAM & CARNATIC MILLS (A BRANCH OF THE BUCKINGHAM & CARNATIC CO. LTD.) MADRAS

BISNEY & CO. MADRAS LTD

బి. బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్ బిస్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి బ్రాండ్

SANFORIZED

'సాన్‌ఫోరైజ్‌డ్' బ్రాండ్ బిస్నీ & కంపెనీ (యు. కె. వి. స్థాపితం) వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.

మోతీలాల్ నెహ్రూ

శతాబ్ద్యుత్సవాల సంఘం

మోతీలాల్ నెహ్రూ జీవిత చరిత్రను ఇంగ్లీషు, హిందీ, తెలుగు, ఉర్దూ భాషలలో రచించిన ఉత్తమ వ్యాసములకు ప్రతిదానికి రు. 100/- బహుమతి యివ్వబడును. అట్టి వ్యాసము సుమారు 5 పేజీల వరకువ్రాసి దానిని 25-4-1961 లోపున అందునట్లుపంపించవలెను.

శ్రీ ఆబిద్ అలీ ఖాన్
ఎడిటర్, సియాసత్
నిజాంషాహి రోడ్, హైద్రాబాద్-1.

తెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు నూతన డ్రెస్సు నిబంధనలననుసరించి 2816 మెట్రులనూ, పార్టులను కుట్టి ఇవ్వడానికిగాను సీలుచేసిన టెండర్లు కావలెను. పోలీసు ఉద్యోగుల వ్యక్తిగత కొలతల ప్రకారం ఈ దుస్తులను కుట్టి బ్యాటాలియన్ హెడ్ క్వార్టర్సుకు సప్లయి చేయవలసి వుంటుంది.

2. పార్టు ఒక్కంటికి 3 గజాల 3 అంగుళాల ఖాకీ డ్రిల్ వస్త్రం, మట్టు ఒక్కంటికి 2 గజాల 23 అంగుళాల ఖాకీ సెల్యూలర్ షర్టింగ్ మేటీ వస్త్రంతోప్పున యీ యూనిటు సరఫరా చేస్తుంది.

3. టెండరులో ఎముక గుండీలు, వత్తుడు గుండీలుకూడా చేర్చాలి.

4. ఆమోదింపబడిన టెండరుకు రు 800/- ల మొత్తాన్ని డిపాజిటు చేయాలి. అంతేకాకుండా అతనికి సరఫరాచేయుచుండే వస్త్రం భద్రత క్రింద దిగువ సంతకం చేసినవారి పేరిట రు. 1600/- లకు బీమా పాలసీ కూడా తీసుకోవాలి.

5. వస్త్రం సరఫరా చేయబడే తేదీ లగాయతు ఒక నెల లోపుగా కుట్టువని ముగించి దుస్తులను యీ యూనిటుకు సప్లయి చేయాలి.

6. ప్రతి మట్టుకూ, పార్టుకు విడి విడిగా రేట్లు పేర్కొనాలి.

7. టెండర్లు దిగువ సంతకం చేసిన వారికి 1960 ఏప్రిల్ 30 వ తేదీ లోపుగా చేరాలి. ఆ తేదీ అనంతరం వచ్చు టెండర్లు పరిశీలింపబడవు.

(సం) కమాండెంట్,
4 వ బ్యాటాలియన్, ఆం. ప్ర. స్పె పో.

విజయవంతమైన 5 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఉషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయ్యలాల్, మినో మంచాక్.

బసంత్ - హైద్రాబాద్ (కాచిగూడ బస్ స్టాప్ వద్ద) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా - సికింద్రాబాద్ నేడు 2 ఆటలు 6-15, 9-15.

బసంత్ టాకీస్ లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

హైద్రాబాదు-ఎ

శుక్రవారం, ఏప్రిల్ 21

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కె. ఆర్. ప్రేమ, కె.ఆర్. గోదామణి, 7-40 గాంధీకథ 8-00 ఆం- వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శంకరాచార్య, నాటిక (హిందీ), రచన: రామమూర్తి "రేణు" 1-30 బాపూరావ్: ఖయాల్ మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా 1-50 తె-వా, 2-00 బాపూరావ్: ఖయాల్ చంద్రికా, మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా 2-10 ఉ. వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక వార్తాకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గాంధీకథ (ఉర్దూ) 7-30 కర్ణాటక సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 దేవదాసి నాటిక, రచన: ఎ.కె. ఆచార్య 9.45 సుగమ్ సంగీత్ 10-00 బాపూరావ్: ఖయాల్, మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 8-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి

60.96 మీ (4920 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 కె ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి 1-30 హైద్రాబాద్ ఎ వలె 2-00 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.12 (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం. వా, 9-15 భక్తిగీతాలు: డి. వి. కృష్ణశాస్త్రి, బృందగానం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీకథ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 సి. కె. సరోజ, 1-30 పి. నాగేశ్వరరావు 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయం 9-30 దేవదాసి నాటిక 9-45 సి.కె. సరోజ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దక్షిణ ప్రాంతంలో హిందీ విశ్వవిద్యాలయం

రాష్ట్ర హిందీ సాహిత్య పరిషత్తు తీర్మానాలు

వరంగల్, ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్ హిందీ సాహిత్య పరిషత్తు కార్యవర్గ సమావేశం స్థానిక హైస్కూలు భవనంలో శ్రీ డి. లక్ష్మణరావు అధ్యక్షతన 16 వ తేదీన జరిగినది. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బారావు ఇంతవరకు జరిగిన కృషిని వివరించారు. శ్రీ ఎన్. రంగయ్య ప్రసంగించారు. ఆ తదుపరి ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి:

(1) దక్షిణ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం ఒక హిందీ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలి. ఇందుకు అన్నివిధాల యోగ్యమైన ప్రదేశం హైద్రాబాద్ నగరం.

(2) అ హిందీప్రాంత విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే హిందీ స్కాలర్ షిప్పులను 800కు పెంచాలి. రీసెర్చ్ స్కాలర్ షిప్పులు ఇవ్వడం కూడా ఎంతైనా అవసరం.

(3) తెలంగాణాలో వలెనే ఆంధ్రలో కూడా జూన్ మాసంనుండి హిందీ బోధనకు నాల్గు పిరియడ్లు చేయాలి.

(4) ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లాకు ఒక్కొక్కరిచొప్పున హిందీ ఇన స్పెక్టర్లను నియమించాలి.

(5) హిందీలో విద్వాన్, ప్రవీణ్ పరీక్షలు ప్యాసైనవారికి పట్టభద్రులనియోజక వర్గంనుండి ఓటు చేయడానికి హక్కు కలిగించాలి.

(6) రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కొరకు ప్రతి జిల్లాలో నడపబోయే హిందీ తరగతులకు స్థానిక హిందీ అధ్యాపకులనే నియమించాలి. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హిందీ తరగతులు నడపడానికై స్థానిక హైస్కూలు అధ్యాపకులకే ప్రాధాన్యము ఇవ్వవలెను.

(7) ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడే హిందీ పోస్టులను సాధ్యమైనంత వరకు ఇక్కడి వారితోనే భర్తీ చేయాలి.

(8) హిందీ అధ్యాపకుల సర్వీస్, స్కేల్స్ నిబంధనలలో మద్రాసు ప్రభుత్వం చేసిన మార్పులను, సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే చేయాలి.

ఆగాపురాలో గాంధీ విగ్రహం

స్థల యజమానికీ స్థానికులకూ మధ్య కలహం

హైద్రాబాద్, ఏప్రిల్ 19

ఆగాపురాలో దర్గాయేయూసఫైన్ వద్ద గాంధీవిగ్రహం సమీపంలో పోలీసు గార్డును వుంచినట్లు తెలుస్తున్నది. గాంధీవిగ్రహం వుంచడానికి నిర్ణయించినస్థల యజమానికీ ప్రజలకూ మధ్య యేర్పడ్డ కలహం కారణంగా పోలీసు బందోబస్తు వుంచినట్లున్నూ, స్థల యజమాని మహ్మద్ మహమూద్ యీసందర్భంలో తెచ్చుకొన్న కోర్టు ఆర్డర్ ఆధారంగా ఆయన తనస్థలంలో నెలకొల్పిన గాంధీబొమ్మను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తాడని ఆ ప్రాంతపుప్రజలు తమఅపేక్షను ప్రకటించటం తో తగాదా ప్రారంభమైనది. తగాదా జరిగేచోటికి పోలీసు సిబ్బంది వెంటనేవచ్చి తోక్యం కల్పించుకొని యీవ్యవహారం శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తిచేసింది. ఈ మాదిరి మరో సంఘటన తటస్థించకుండా నిరోధించడానికి యిద్దరు పోలీసు ఉద్యోగులను ఆప్రదేశంలో కాపుదలగా వుంచటం జరిగింది.

సోవన్న ఫౌమా అమెరికా పర్యటన రద్దు

వాషింగ్టన్, ఏప్రిల్ 19

లావోస్ తటస్థ వాద నాయకుడు ప్రిన్స్ సోవన్న ఫౌమా తన అమెరికా పర్యటనను మానుకొన్నట్లు మాస్కోలోని అమెరికా రాయబార కార్యాలయానికి తెలిపాడని గత రాత్రి వాషింగ్టన్ లో ప్రకటించబడింది.

ప్రస్తుతం సోవన్న ఫౌమా ప్రపంచ పర్యటన సందర్భంగా రష్యాలో ఉన్నాడు.

క్యూబాదళాలచే ఒకవిరోధ నౌక, 8 విమానాలు ధ్వంసం

లండన్, ఏప్రిల్ 19

క్యూబా నౌకా వైమానికదళాలు నిన్న క్యూబాకు చేరవేయబడుతున్న దండయాత్రా దళాలున్న ఒక నౌకను మరి 8 విమానాలను కూల్చివేసినట్లు గతరాత్రి ఇక్కడి క్యూబా రాయబార కార్యాలయము ప్రకటించింది.

క్యూబాలో పరిస్థితి ప్రభుత్వాధీనములోనే అదుపులోనే ఉన్నట్లు యీ ప్రకటనలో పేర్కొనబడింది.

విప్లవ దళాలతో పోరాటములో ఒక క్యూబా నౌకకూడా మునిగిపోయినట్లు తెలుపబడింది.

క్యూబా ప్రధాని ఫిడల్ కాస్ట్రో బాడ్ కాస్టు ప్రసంగం వాయిదా వేయబడింది. క్యూబా దండయాత్ర నిరోధించబడిందని దేశానికి ప్రకటించే అవకాశము త్వరలో ఉన్నందుననే యీ వాయిదా జరిగినట్లు భావించబడుతున్నది.

హవానాలో ప్రజా జీవితం యథాతథంగానే సాగిపోతున్నదట.

ఒక విమాన వాహక నౌకనుండి బయలుదేరిన ఒక సైనిక విమానము క్యూబా ఫైటర్ విమానముచే కూల్చబడిందని ప్రేగ్ లోని క్యూబా రాయబార కార్యాలయము ప్రకటించింది.

క్యూబాలోని ఓరియంట్ రాష్ట్రములో ఉత్తరానగల మయారీ అను పట్టణాన్ని క్యూబా ప్రభుత్వ దళాలు తిరిగి ఆక్రమించుకున్నట్లు కూడా మియామీనుండి ప్రకటించబడింది. క్యూబాలో యుద్ధము బహిరంగంగా భారీ యెత్తున సాగడములేదనీ, గెరిల్లా పోరాటము పద్ధతి అనుసరింపబడుతున్నదనీ ఆ ప్రకటనలో ఉంది.

విదేశీ మిషన్లకు రహస్య సమాచారం ఇచ్చిన ఉద్యోగులు

ఐదుగురిని గత పదేళ్లలో శిక్షించినట్లు శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

గత పది సంవత్సరాలుగా విదేశీ మిషన్లకు ఢిల్లీలో రహస్యసమాచారం అందిస్తున్న నలుగురు అధికారులపై డిపార్టుమెంట్లద్వారా మరొకరిపై క్రిమినల్ పద్ధతిద్వారా కేసులు నడుపబడ్డాయని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

వీరందరినీ ఉద్యోగాలనుండి తొలగించారు.

వీరిలో ఒకరికి పదేళ్ళ కఠినశిక్ష, ముగ్గురికి ప్రివెంటివ్ డిటెన్షన్ విధించబడింది. ఈఅయిదుగురిలో నలుగురు ఎన్ డి ఓ లు, ఒకరు గెజిటెడ్ ఉద్యోగి

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు కృషి

ఆదిలాబాద్, ఏప్రిల్ 19

కంగుటగ్రామంనుండి సమీపంలోని పి డబ్ల్యు.డి. రోడ్ వరకు అప్రోచ్ రోడ్ నిర్మాణానికై జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి, లోక్ పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ రామన్న కలిసి రు 8 వేలు విరాళంగా సేకరించారు

జిల్లా పరిషత్తు చేపట్టిన నాల్గురోడ్ల నిర్మాణాల్లో యిదొకటి.

శ్రీ నరసారెడ్డి పి డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోకలసి ఎనిమిదవ తెగ్వల్ని, వంటకాలువల్ని పరిశీలించారు. సుర్నా ప్రాజెక్టు స్థలానికి కూడా ఆయన వెళ్ళారు. కట్ట నిర్మాణంలో అధికారులకు తోడ్పడాల్సిందిగా ఆయన గ్రామస్థుల్ని కోరారు. ఆయన వెంట ఆర్. డి. ఓ. కూడా వచ్చారు.

ఆదిలాబాద్ జిల్లాపరిషత్తు సిబ్బంది సమావేశం 10 వ తేదీన జరిగిన వివిధ రంగాల్లోని కృషిని సమీక్షించింది.

క్రుశ్చేవ్‌తో సోవన్న ఫౌమా చర్చలు

మాస్కో, ఏప్రిల్ 19

లావోస్ మాజీ ప్రధాని ప్రిన్స్ సోవన్న ఫౌమా నల్ల సముద్రప్రాంతంలోని సోచిలో రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్‌ను కలిశాడు. ఈయిరువురి మంతనాల్లోనూ రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో కూడాపాల్గొన్నాడు. లావోస్ ప్రభుత్వ వ్యవసాయశాఖ స్టేట్ సెక్రటరీ సిసుమాంగ్ సిసలూంస్కీ కూడా పాల్గొన్నట్లు టాస్ ప్రకటించింది.

రష్యాచే లావోస్ ప్రధానిగా గుర్తించబడిన ప్రిన్స్ సోవన్న ఫౌమా ప్రస్తుతము ప్రపంచ పర్యటన చేస్తున్నాడు.

ప్రిన్స్ సోవన్న ఫౌమా, రష్యా ప్రధానిని కలిసేందుకై సోచికి బయలుదేరేముందు మాస్కోలో రష్యా అధ్యక్షుడు బెర్జ్నేవ్‌ను విదేశాంగ మంత్రి గ్రోమికోను, ప్రథమ డిప్యూటీ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌ను కలిశాడు.

నెహ్రూతో తిరిగి దలైలామా మంతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

భారత ప్రధాని శ్రీ నెహ్రూతో దలైలామా నిన్న రెండుసార్లు మంతనాలు జరిపారు. ఇద్దరూ మొత్తం 2 గంటల 20 నిమిషాలు మాట్లాడుకున్నారు.

దలైలామా గౌరవార్థం ప్రధాని నెహ్రూ నిన్న విందుచేశారు.

విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎస్. మెహతాలు కూడా విందుకు హాజరయ్యారు. విందు సందర్భంలో జరిగిన మంతనాలుకాక శ్రీ నెహ్రూ తరువాత హైద్రాబాద్ భవనానికి వెళ్ళి దలైలామాను కలిసి గంటా 20 నిమిషాలు మాట్లాడి వచ్చారు.

దలైలామా నిన్న ఉపరాష్ట్రపతిని కూడా కలిశారు.

వచ్చే ఏప్రిల్ నుండి మెట్రిక్ తూకాల నిర్బంధపు అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

వచ్చేఆర్థిక సంవత్సరంనుండి నిర్బంధంగా మెట్రిక్ తూకాల వాడకాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకురావటం జరుగుతుందని నేడు లోక్ సభలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర శ్రీకాళికా సింగ్ ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

మెసర్స్ కల్వకూర్తి నారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజెంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు ఫోన్ నెం. 4112

హైద్రాబాద్, ఏప్రిల్ 19

(క్వింటల్ ధరలు)

వానకరాలు	57-00 59-50
గర్కలు	51-00 53-00
పాలకుర్కలు	56-00 58-00
24 నంబర్లు	64-00 66-50
బంగారుతీగెలు	67-00 71-00
గుజ్జలు	58 00 60-50
గొట్టెవియ్యం	49-00 51-00
కుసుమవియ్యం	58-00 60-00
దొడ్డవియ్యం	52-00 54-50
నెంబర్లు	56-0 59-00
పాంబర్లు	62-00 72-00
బొట్టపాంబర్లు	62 00 69-00
మాకలు	81-00 88-00
వరంగల్ సాం. పా.	75-00 76-00
బర్మా గోధుమలు	58.00 56-00
కర్నూలు గోధుమలు	
కుస్మలు	52-00 54.50
కందులు పెద్దవి	40.00 42-00
కందులు చిన్నవి	39.00 40-00
మినుములు	58 00 55-00
పెసలు	48 00 45.50
తెల్లం కొ.	27-00 35-00
పెసర్లు కొ.	58-00 68-50
శనగలు	96-00 98-50
శనగపప్పు	88 00 84-75
మిరపకాయలు	90-00 175-00
పసుపు	84-00 94 00
ఉల్లిగడ్డ కొ.	9 0 11-50
చింతపండు కొ.	55 00 78-00
నల్ల పులుపలు	8[illegible]-00 85-50
తెల్ల నువ్వులు	160-00 172-00
సద్దలు	86-00 88-00
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52 00
శెనగపప్పు	51-00 58-00
పెసరపప్పు	74 00 76-00
మినుపప్పు	71-00 72 00
ఆముదాలు	64-00 65-00
లంకపిండి	44.00 44 50
ఇలాతిదాన చిం 18	84-0 87.50
యెర్ర నువ్వులు	
యెర్ర కొబ్బర్లు	
అల్లం	48-00 60-00
యెల్లిగడ్డ	4[illegible]-00 60-00
పల్కునూనె	21-00 21-[illegible]
ధనియాలు	82 00 95 00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 48890.

హైద్రాబాద్ ఏప్రిల్ 19

బంగారం	142 25
అలోక్ చీనపులు	142-50
సవరను	95-00
వెండి 100 తు.	240.00
చిల్లర	2-44

సిక్కిమ్ రాఫిల్

నమ్మకమైన సగము బహుమతులు

మొదటి బహుమతి రు. 1,00,000/-

రెండవ బహుమతి రు 25,000/-

అనేకమైన ఇతర బహుమతులు గెలవండి.

రాబోవు బహుమతిదారు మీరే కావచ్చు. ఎల్లప్పుడు అదృష్టమతకు చేయూత నొసంగునది.

టికెట్ విలువ రు 1/- మాత్రమే.
19 టికెట్ల పుస్తకం రు. 12/- మాత్రమే.
పూర్తి చేయబడిన ఫారము డబ్బు పంపుట 12-5-61 వరకు అంగీకరించబడును.

డ్రా తేది. 20-5-1961

ఫారములు తెప్పించుకొని మీ అదృష్టమును పరీక్షించుకోండి. సమీపమున గల ఏజంటుకు లేక నేరుగా గౌరవ కార్యదర్శి హెడ్ ఆఫ్. ఛారిటీస్ ఫండ్ గంగ్‌టోక్ (సిక్కిమ్)కు వ్రాయండి.

భారతీయ శిక్షాస్మృతి సెం 294/ ఎ సెక్షన్ ప్రకారము నెం. II జి ఎస్/1/59 తేది 2-4-59న సిక్కిమ్ ప్రభుత్వము అనుమతి పొందబడినది.

హైద్రాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు సప్లయి కానట్టివారు, హైద్రాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయములో సంప్రదించవచ్చును టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు మరియు సిండికేట్ రిజిస్ట్రేషన్ కార్డు చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 73
7.50-20 నెంబర్లు 695 నుండి 700
8.25-20 నెంబర్లు 31 నుండి 36
9.00-20 నెంబర్లు 119 నుండి 120

2-5-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.



వేలాది ప్రజలు కొనుచున్న

అజంతా సైకిళ్ళు

గట్టిదనము * నాణ్యత * మన్నిక సరసమైన ధరలు.
అభిరుచికి తగిన అనేక రకముల సమూనాలు గలవు.

బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీస్

ఆఫీసు: ఉస్మాన్‌గంజ్ హైద్రాబాద్ ఫోన్: 4868 (ఆం-ప్ర)

ఫ్యాక్టరీ: మార్వాడీరోడ్ నిజామాబాద్ ఫోన్: 177 (ఆం-ప్ర)

A. A.

నేటి రాత్రి — నేటి రాత్రి

K. A. S. ప్రొడక్షన్స్ సమర్పించు
B. V. N. ప్రొడక్షన్స్ వారి:

పాపాల భైరవుడు

(తెలుగు)

తా: అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, వీరప్ప, గోపాల్, రాజ్‌కుమారి.

ప్రకాష్ - మంగళ్ హాట్. రాహత్ - ముషీరాబాద్. చిత్రా - సికింద్రాబాద్.

ఆటలు: 6-15, మరియు 9-30 గం.

మరియు లక్ష్మీ వరంగల్. శ్రీ వెంకటలక్ష్మీటాకీస్ ఖమ్మం. ప్రభాత్ నిజామాబాద్.

—పూర్ణా విడుదల.

6 వ సంయుక్త వారం

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు

భార్యా భర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి సూర్యకాంతం, గిరిజ, గుమ్మడి, పద్మనాభం

కమల్ - హైద్రాబాద్. రాజేశ్వర్ - సికింద్రాబాద్.

ఆటలు: 6-0. మరియు 9-30.

శ్రీనివాస్-వరంగల్.

—నవయుగ.

4 వ సంయుక్త వారము

లలితకళానికేతన్

భక్త జయదేవ

(తెలుగు)

సాగర్ - హైద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.

మరియు రామా- వరంగల్

(Trupix) విజయ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

ఈ సంవత్సరం రాష్ట్రపతిచే బంగారు పతకం పొందిన

ఎల్. బి. ఫిల్మ్స్:

అనూరాధ

పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైద్రాబాద్.

(ఆంధ్ర ప్రదేశ్ గర్వించదగినది)

ఆటలు: 1-00, 4-00, 9-30 గం.

(Trupix) —అన్నపూర్ణ విడుదల.

Proclamation for appearance of defendant.

Before the 3rd Assistant Judge, City CivilCourt, Hyderabad

O. S. No. 4 of 1961.

Between:-
Kartar Singh ... ... Plaintiff,
and
Satyanarayan Reddy ... Defendant.
Claim:- Money Suit for Rs. 5,000/-

To: SatyanarayanReddy son of VenkatReddy, Caste Reddy age 35 years, occupation agriculture, resident of Rudraram village, Taluq Siddipeth, District Medak.

Where-as the plaintiff Kartar Singh has instituted a suit for Rs. 5,000/- against you in the Court of III Assistant Judge, City Civil Court. Summons were issued to you through the Court and registered post but you are avoiding to serve the summons. Hence you are hereby informed to appear before the above said court at 11 A. M. on 30-5-61 in person or through an Advocate to defend the sui , failing which the suit will be heard and decided 'exparte against you.

Sardar Chaman Singh,
Advocate, B. A. ,LL. B.,
531, Chikkad palli, Hyderabad.

రేపు సా॥ 2-30 కు విడుదల

రజతోత్సవములు చేసుకొన్న రమ్యమైన చిత్రము.

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి (తెలుగు)

తారలు: అంజలీ, నాగేశ్వరరావు.

చిత్రా- సికింద్రాబాదు. — భ్రమియా విడుదల.

రేపు 12-15 గం॥ విడుదల

"శారద", "ఖోటిబహన్" చిత్ర నిర్మాతలు

మరొక మహత్తర చిత్రమును సమర్పించుచున్నారు.

ప్రసాద్ ప్రొడక్షన్స్

ససురాల్

తా: రాజేంద్రకుమార్, పరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, సుభాషిణి, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.

నిర్మాత ప్రసాద్ | దర్శకత్వం టి. ప్రకాశరావు. | సంగీతం శంకర్ జైకిషన్.

రాయల్ హైదరాబాద్ — ఆటలు: 12-15, 3-00, 6-15, 9-30

ప్యారడైజ్ సికింద్రాబాద్ — ఆటలు: 3-00, 6-15, 9-30

రాయల్ టాకీసులో ఉ॥ 11-00 నుండి 1-00 మధ్యన మరియు ఆటల సమయములలోను ప్యారడైజ్‌లో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్.

(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ఎన్. సి. ఫిలిమ్సు సమర్పించు:

ముడ్ ముడ్ కేనా దేఖ్

తా: భారత్‌భూషణ్, అనితాగుహ, హెలెన్.

తదుపరి మార్పు:

లిబర్టీ హైదరాబాదు. | ప్రకాష్ మంగళ్‌హాట్.

(Trupix) —సుధాపిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Coi... a Printig Press Hyderabad (A. P.)

నగర వార్తలు

"గాలిబ్ గీతాలు" కృతి సమర్పణా విష్కరణోత్సవాలు

శ్రీ దాశరథి తెనిగించిన గాలిబ్ గీతాలు 22 ఏప్రిల్ శనివారంసాయంత్రం 6 గంటలకు ఉర్దూ హాలులో ప్రఖ్యాత సినిమా నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు కృతిసమర్పణ జరుగును సభకుఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా॥ తెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహింతురు ఉత్తర ప్రదేశ్ గవర్నరు డా॥ బూర్గుల రామకృష్ణరావు కావ్యావిష్కరణ గావింతురు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జరిగే యీ సభలో శ్రీ ఆరుద్ర ఉపన్యసిస్తారు. ప్రచురణ కర్త శ్రీ ఎం. ఎన్. రావు అభినందనలతో సభ ముగుస్తుంది. దాశరథి కవితా గానం చేస్తారు.

కానిస్టేబిల్ దౌర్జన్యం కేసులో నిందితుని విడుదల

రెయిన్ బజార్‌లో పోలీసు హెడ్ కాన్ స్టేబిల్ ను గాయపరచాడని సయీద్ బిన్ అలీ అనే 30 యేండ్ల యువకునిపై పెట్టిన కేసు అపీలును నగర వాలుగవ అడిషనల్ జడ్జి శ్రీ సి. గురుమూర్తి విచారించి నిందితుని విడుదల చేస్తూ తీర్పు యిచ్చారు.

బొగ్గులకుంట హత్యాకేసులోనిందితుడు సయీద్ బిన్ అలీ 10సం॥ ల కఠిన శిక్షను యిప్పుడు అనుభవిస్తున్నాడు. జోసీ హత్యకేసులో పట్టుబడవలసిన నిందితుడు తహిర్ బిన్ అలీకి యితడు సోదరుడు.

సయీద్ బిన్ అలీ మరికొందరితో కలసి పోలీసు హెడ్ కాన్ స్టేబిల్ ను ఎదుర్కొన్నాడని, తర్వాత అతనిని నిర్బంధించ ప్రయత్నించారని ముద్దాయి పోలీసుకాన్ స్టేబిల్ ను గాయపరచి అతని సైకిలును, గడియారాన్ని తీసుకొని వెళ్ళాడని ప్రాసిక్యూషన్ వారు ఆరోపించినారు.

జంట నగరాలలో పోలీసుల జాగ్రత్తాచర్యలు

పద్మ అనే స్త్రీ విటులవేటసాగిస్తున్నదన్న నేరంపై ముషీరాబాదు పోలీసు సిబ్బంది నిర్బంధంలోకి తీసుకొన్నది.

సికింద్రాబాదు డివిజన్‌లో 18మంది అవారాలను పోలీసులుఅరెస్టుచేశారు.

దొంగసారాయి అమ్ముతున్నారన్న అభియోగంపై 7 గురిని పోలీసు ఉద్యోగులుఅరెస్టుచేసి తర్వాత బెయిలు మీద వదిలిపెట్టారు.

గోపాలపురం ప్రాంతంలో కొందరిపై పోలీసులు సట్టా వ్యాపారపు కేసులు పెట్టారు.

మేయర్ శ్రీ దుసాజ్ నగర పర్యటన

కూచి ఫతేసుల్తాన్, కూచి చిరాగ్ అలీ ప్రాంతాలను (బస్తీని) హైదరాబాద్ మేయర్ శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ శ్రీ యర్రం సత్యనారాయణ ఎం. ఎల్. సి. తో కలిసి సందర్శించారు. ఈ బస్తీలకు చెందిన కార్పొరేటర్ శ్రీ గులాంయాజ్ దానీ, మండల్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బాబూరావు ఆప్రదేశాలను మేయర్ కు చూపారు.

జాన్‌కంపెనీవద్ద సబ్ వే నిర్మించవలసిన అవశ్యకతను గురించి యాజ్ దాని మేయర్ దుసాజ్‌కువివరించారు. ఇక్కడ సబ్ వే నిర్మించడానికి లక్ష రూపాయల ఖర్చుతో ఒక పథకాన్ని కార్పొరేషన్ సిద్ధంచేసిన విషయము పాఠకులకు తెలిసినదే.

కర్నూల్లో గుమాస్తా నిరశన దీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 19

కర్నూల్ (పశ్చిమం)లోని ఓప్రైవేట్ క్లాత్‌స్టోర్సు గుమాస్తా శ్రీ నరహరి నారాయణశెట్టి తనయజమాని 5 వేల రూపాయలు పరిహారం చెల్లించాలన్న కోర్కెను ఫలింప చేసుకొనుటకు గత 6రోజులనుంచి నిరాహార దీక్షను సాగిస్తున్నాడు: ఇతడు ఆ వ్యాపార సంస్థలో 12యేండ్లపాటు గుమాస్తాగా పనిచేసినతర్వాత పని తృప్తికరంగా లేదన్న కారణాన అతని యజమానులు ఫిబ్రవరిలో పనినుంచి తొలగించారట. పనిచేస్తుండగా అతని చేయి విరిగినందున దానికి పరిహారంగా రు.5వేలు యజమాని తనకు చెల్లించాలని, శ్రీ నరహరి నారాయణశెట్టి కోరటం దానికి యజమాని ఒకవెయ్యి రూపాయలు యివ్వటానికి యిష్టపడటం జరిగింది. ఉభయవర్గాలు తమ తమ వాదాలను సమర్థించుకొంటూ కరపత్రాలను అచ్చువేసుకొని పంచిపెట్టుకోవడం గమనార్హమైనది. గుమాస్తా పాక్షికుతిపరులు నిరాహార దీక్షకు గల కారణాలను పేర్కొంటూ కాగితాలను ఒకప్రక్క ప్రజలకు అందచేస్తుంటే మరో ప్రక్క యజమానితరపు మనుష్యులు వారికి వ్యతిరేకంగా గుమాస్తాపై ఆరోపణలుచేస్తూ కరపత్రాలను విడుదల చేయటం జరుగుచున్నది. అక్కడి పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

'వెనుకబడిన తరగతుల' కొరకు నిధులు

కొరతలేదని రాష్ట్రాల నుండి సమాచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకొరకై రెండవ ప్రణాళికలో కేటాయించిన సొమ్ము ఈ సంవత్సరం మార్చి మాసాంతంలోగా దాదాపు పూర్తిగా ఖర్చు అయి ఉంటుందని రాష్ట్రాల నుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

రెండవ ప్రణాళికలో ఇందు నిమిత్తము కేటాయించిన మొత్తం. ఖర్చు దాదాపు 91 కోట్ల రూపాయలు. ఇందులో రాష్ట్ర రంగంలో ఖర్చు రూ. 59.81 కోట్లు. కేంద్రం, రాష్ట్రాలు ఈరెండూసమానముగా ఈఖర్చును భరించవలసి ఉంటుంది. పోతే, కేంద్ర రంగంలో ఖర్చు రూ. 30 69 కోట్లు- కేంద్రమే ఈఖర్చునంతా భరించవలసి ఉంటుంది.

అందిన సమాచారాన్నిబట్టి రాష్ట్ర రంగంలో రూ. 58.60 కోట్లు, కేంద్ర రంగంలో రూ. 30.98 కోట్లు ఖర్చు అయింది.

ప్రణాళికాంతానికి దాదాపు రూ. 1.45 కోట్ల మొత్తం ఖర్చుకాకుండా మిగిలిపోతుందని క్రిందటి సంవత్సరం మధ్యలో రాష్ట్రాలు కేంద్రానికి తెలియ చేశాయి. పూర్తి మొత్తం ఖర్చు అవడానికి వీలుగా కేటాయింపు సొమ్మును తగు విధంగా తిరిగి పంపిణీ చేసేందుకు వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంగీకరించింది.

"షెడ్యూల్డు తరగతులు" అన్న పదం (ఏ) షెడ్యూల్డు కులాలు (బి) షెడ్యూల్డు జాతులు (సి) మాజీ నేరస్థుల జాతులు మొదలైన వారికి వర్తిస్తుంది. ఈ తరగతుల వారి అభివృద్ధి విషయంలోనూ, సాంఘికంగానూ, విద్యా విషయకంగానూ వెనుకబడడం వల్లనూ, అస్పృశ్యత కారణంగానూ ఏర్పడిన కష్టనిష్ఠురాలను తొలగించే విషయంలోనూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ప్రత్యేక బాధ్యత ఉన్నది.

షెడ్యూల్డు కులాల వారి జనాభా 5.53 కోట్లవరకు ఉన్నదనీ, షెడ్యూల్డు జాతుల జనాభా 2 25 కోట్లవరకు ఉన్నదనీ అంచనా. మాజీ నేరస్థ జాతుల వారి సంఖ్య సుమారుగా 40 లక్షలు.

నల్లగొండలో ప్రశాంతముగా మల్టీపర్పస్ పరీక్షల నిర్వహణ

నల్లగొండ, ఏప్రిల్ 19

నల్లగొండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను మల్టీపర్పస్ పరీక్షల కేంద్రముగా ప్రభుత్వము ఈ సంవత్సరమే నిర్ణయించింది. గతములో ప్రభుత్వ బాలుర పాఠశాల పరీక్షల కేంద్రముగా ఉన్నప్పుడు అక్కడ ఉత్పన్నమైన అసంతృప్తికర వాతావరణం గురించి పెక్కుమంది బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయినులను లెదిరించారు. దానిపై ఉపాధ్యాయినులు బాలురపై వర్యవేక్షణకు కొంత జంకును ప్రకటించారు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి దీనారాణి ధైర్యాన్ని చెప్పి వారిని పర్యవేక్షణకు పంపారు. పరీక్షలు మార్చి 27 న ప్రారంభమైనవి. 288 మంది విద్యార్థులు పరీక్షలకు కూర్చున్నారు ప్రధానోపాధ్యాయిని అతి నమ్రతతో మాతృప్రేమను విద్యార్థులపై చూపి వారి ప్రవర్తన పరీక్షలకు యేలాంటి ఆటంకము కలుగకుండ చేశారు విద్యార్థులు తమ బాధ్యతను గుర్తెరిగి సత్ప్రవర్తనను ప్రదర్శించారు. వారిలో కలిగిన ఈ మార్పుభవిష్యత్తులోపరీక్షలు చక్కగా జరగడానికి వాంధియని వారు నిరూపించుకోడముతో అధ్యాపక బృందం సహకారముతో పరీక్షలు ప్రశాంతముగా సాగి పోయినవి. (ఓ. వి)

శ్రీ కాళహస్తీశ్వరదేవాలయ సిబ్బంది సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 19

చిత్తూరు జిల్లా కాళహస్తిలోని కాళహస్తీశ్వరుని ఆలయ సిబ్బంది తమ వరుమానాలు పెంచుమంటూ సమ్మెచేయటం ప్రారంభించారని యిక్కడి పోలీసు శాఖకు వార్త అందింది.

ఈ దేవస్థానంలో 84 గురు పనిచేస్తున్నారని వారిలో ఒకరు మినహా మిగతా అందరూ సమ్మెలో పాల్గొంటున్నారని అక్కడి పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని వార్తలో పేర్కొనబడినది.

ట్రేడ్ యూనియన్ నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఈస్టుఇండియా డిస్టిలరీస్ మరియు చక్కెర ఫ్యాక్టరీ సిబ్బంది, పనివారల సంఘం కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేయబడినది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీమతి ఆర్. మనోహరం, శ్రీ పి. సోమసుందరరావువ్యవహరిస్తున్నారు.

డాక్టరు, మందులులేని ఇల్లెందు వైద్యశాల

ఇల్లెందు, ఏప్రిల్ 19

ఇల్లెందునుండి కాంగ్రెస్ క్రియాశీల సభ్యుడు శ్రీకస్తూరి లక్ష్మీనరసింహం స్థానిక ప్రభుత్వవైద్యశాల పరిస్థితులు డాక్టర్ లేని పరిస్థితులవలన ప్రజలకు కలుగుచున్న నష్టములనుగూర్చి యీ క్రిందివిధముగా తెలియజేయుచున్నారు

తాలూకా కేంద్రమైన యిచ్చట ప్రభుత్వ వైద్యశాల ఒకటి వుంది. యీ వైద్యశాలను లోకల్ ఫండ్ బిల్డింగులో నడుపుచున్నారు. వైద్యశాల నిమిత్తం ప్రభుత్వంవారు తగు సదుపాయాలతో యింతవరకూ నిర్మించలేదు. నామమాత్రముగా వైద్యశాల నడుపబడుతూ వుంది. దాదాపు 10 మాసాలనుండి డాక్టర్ లేరు. ప్రభుత్వం కొత్తవారిని పంపిచకనే పాతవారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. డాక్టర్ లేని కారణంవలన ప్రజలు నష్టకష్టములకు ఎంతో గురిఅవుచున్నారు. ప్రజల జబ్బులను గుర్తించువారు వైద్యశాలలో లేరు. తగిన మందులు కూడాలేవు. కంపౌండర్ తనకు తోచిన మందులు పోస్తున్నారు. కలవారు ప్రయివేటు డాక్టర్‌లచే చికిత్స చేసుకోగలుగుచున్నారు పేద ప్రజలు దిక్కులేక ఎన్ని సార్లయినా ప్రభుత్వ ఆసుపత్రికి రావటం ఇచ్చిన మందు తీసుకొని పోవటము జరుగుచున్నది. అకస్మిక మరణాలు ఎన్నో జరిగినవి. శవ పరీక్షలు జరుపాలనిన యిచ్చట డాక్టర్ లేనికారణాన శవాలను లారీలపై కొత్తగూడెం, ఖమ్మం, గార్ల మొదలగు వైద్యశాలలకు గొనిపోయి అచ్చట ప్రభుత్వ డాక్టర్‌చే జరిపించిన సంఘటనలు చాలా కలవు. శవ పరీక్షలు పూర్తి అయ్యేవరకు రెండుమూడు రోజులయినా జరుగును. దుర్వాసనతో శవాలనుతీసుకొని వెళ్ళి శవ పరీక్ష జరిపిస్తున్నారు.

వైద్యశాలకు బిల్డింగ్ తగు సదుపాయాలతో లేనందున యిన్ పేషంట్సుగా ప్రజలు చేరజాలకున్నారు. లోకల్ ఫండ్ బిల్డింగులో నుండి వైద్యశాలను మార్చవలసిన ఆవశ్యకత కలదు. యిన్ పేషంట్సు వరండాలలో వుండు అవకాశం మాత్రమే కలదు. వేసవి కాలం వడగాల్పులు, శీతాకాలంలో చలితో, వర్షాకాలములో జల్లువర్షం పడును. యీ వైద్యశాల పరిస్థితులు చాలా అసంతృప్తికరముగా వున్నవి. అన్ని సదుపాయాలతో వైద్యశాల నిమిత్తము బిల్డింగ్ ప్రభుత్వము నిర్మించుటకు పూనుకోవాలిన వైద్యశాలలో డాక్టర్ లేని లోటునుతీర్చుటకు తక్షణం డాక్టర్ ను యిచ్చుటకి పంపించుట జరుగాలి" —

శాసనసభ ఓటరు జాబితాల పునఃపరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 19

గత జనవరి 18వ తేదీన జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో శాసన సభ ఓటరు జాబితాలు సాధారణంగా పునఃపరిశీలన గావింపబడే ప్రాంతాలలో ఓటరుజాబితాల ప్రారంభ ప్రకటన 1961 ఏప్రిల్ 1వ తేదీన జరుగుతుందనీ ఈ ముసాయిదా జాబితాలలో పేర్లులేనివారు ఆరవ నెంబరు ఫారములో క్లెయిము దరఖాస్తులు వారిని తమ ప్రాంతానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ అధికారిఅంటే రివెన్యూ డివిజనల్ అధికారికి లేదా ఇందుకు సంబంధించిన మరెవరయినా అధికారికి 1961 మే 1వ తేదీలోపుగా దాఖలు చేయాలని తెలియ జేయడమయినది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం సాధారణ పునఃపరిశీలన జరిగే శాసనసభా నియోజక వర్గాలన్నింటిలోనూ ఓటర్ల జాబితాల ప్రారంభ ప్రకటన ఈనెల 1వ తేదీన జరిగింది.

ఈ నియోజక వర్గాలలో క్లెయిమ్ దరఖాస్తులనూ, అభ్యంతరం పిటిషన్‌లను దాఖల్ చేయడానికి చివరి రోజు ఇదివరకే తెలిపినట్టు మే 1వ తేదీ ఓటర్ల జాబితాలో నమోదు కావడానికి అర్హతలున్న వారందరిపేర్లు1961వ సంవత్సరానికిప్రకటించబడేఓటర్లుజాబితాలలో చేర్చబడునట్లు చూడవలసిందిగా యావన్మందికి విజ్ఞప్తి చేయబడుతున్నది. వీటిలో పేర్లులేనివారు,1930 ఓటర్ల నమోదు నియమావళికి అనుబంధపరచబడిన 6వ నెంబరు ఫారములో క్లెయిము దరఖాస్తులు దాఖలు చేసి తమపేర్లు 1961వ సంవత్సరపు ఓటర్ల జాబితాలలో చేర్పించుకోవలసినదిగా కోరడమైనది. ఆరవ నెంబరు ఫారములను తహశీల్దార్‌లు లేదా రెవెన్యూడివిజనల్ అధికార్ల కార్యాలయాలనుంచి పొందవచ్చును. పేర్లు చేర్చడానికి పెట్టుకునే క్లెయిములనూ ఓటర్లజాబితాలోని ఏదైన అంశం లేదా అంశాలవిషయంలో తెలుపుకునే అభ్యంతరాలకు పిటిషన్లను 1961 మే 1వతేదీ వరకు దాఖలుచేయాలి. ఈ పిటిషన్లను సందర్భాన్నిబట్టి 7లేదా 8వ నెంబరు ఫారములో దాఖలు చేయాల్సి వుంటుంది. ముద్రిత ఫారములనేగాకుండా సైక్లోస్టయిలు చేసిన ఫారములను మైపుచేసిన ఫారములను లేదా చేతితో వ్రాసిన ఫారములను దాఖలుచేయవచ్చు.

క్లెయిముదరఖాస్తులను లేదా అభ్యంతరపు పిటిషన్లను రిజిస్ట్రేషను అధికారి (రెవెన్యూ డివిజనల్ అధికారి)కు గానీ లేదా అందుకు సంబంధించిన మరెవరైనా అధికారికిగాని స్వయంగా దాఖలుచేయవచ్చు లేక రిజిస్టరు పోస్టులో పంపించవచ్చును. 1960 ఓటర్లనమోదు నియమావళినుంచి పత్రికాక్లెయిము దరఖాస్తుపైగానీ లేదా అభ్యంతరపు పిటిషను పైగాని ఆప్రాంతపు ఓటర్లజాబితాలలో పేరువున్న ఎవరైనా వ్యక్తి వంతకం వుండటం అవసరం. ఓటర్ల జాబితాలోని ఏదైనా అంశం లేక అంశాలవిషయంలో తెలుపుకునే అభ్యంతరాలకు అందుకు సంబంధించిన వ్యక్తి వాటిని దృష్టికి తెచ్చినప్పుడే ప్రాధాన్యం ఇవ్వడమవుతుంది. నిర్ణీత గడువులోపుగా రానటువంటి లేదా నిర్ణీత పద్ధతిలో లేనటువంటి క్లెయిము దరఖాస్తులు, అభ్యంతరపు పిటిషన్‌లు నిరాకరించబడతాయి. క్లెయిములు, అభ్యంతరాలన్నింటిని రిజిస్ట్రేషను అధికారి పరిష్కరిస్తాడు. క్లెయిము దరఖాస్తు పెట్టుకున్న లేదా అభ్యంతరపు పిటిషను దాఖలుచేసిన వ్యక్తి వాటివిషయంలో ఏదైనా అంతిమ నిర్ణయం గైకొనబడనిపూర్వం ఏదైనా సమాచారం కొరకు వ్రాయవచ్చు.

బొంబాయినుండి దక్షిణభారతానికి వేసవి విశేషాణీకుల ఒత్తిడి తగ్గించుటకు సెంట్రల్ రైల్వే ఏర్పాట్లు

వేసవికాలపు సెలవుల్లో వెళ్ళు విశేషాణీకుల సౌకర్యార్థమై బొంబాయినుండి దక్షిణభారతానికి సెంట్రల్ రైల్వే హాలిడే స్పెషల్ ట్రయిన్ల ఏర్పాటుచేస్తున్నది. ఇవి బొంబాయి వి.టి. కొచ్చిన్‌హార్బర్ టెర్మినస్‌లమధ్య నడుపబడుతవి. 1961 ఏప్రిల్ 22, 24, 25, 29 తేదీలలో బొంబాయి వి.టి నుండి ఉదయం 10 గంటల 5నిముషములకు వాల్గు హాలిడే స్పెషల్ ట్రయిన్‌లు నడుపబడుతవి. ఇవి మూడవనాడు ఉదయం 9-20 గంటలకు కొచ్చిన్‌హార్బర్ టెర్మినస్‌కు చేరుతవి.

తిరుగు ప్రయాణంలో ఈ స్పెషల్ రైళ్ళు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌నుండి బొంబాయివి.టి.కి ఏప్రిల్ 21, 24, 26, 28 తేదీలలో బయలుదేరుతవి కొచ్చిన్‌హార్బర్ టెర్మినస్ వద్ద సాయంత్రం 7-5 గంటలకు బయలుదేరి మూడవనాడు బొంబాయి వి.టి.కి రాత్రి 8-35 గంటలకు చేరుతవి.

కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు ఈ స్పెషల్ ట్రయిన్లలో ఒక ఫస్టుక్లాసు ఒక థర్డ్‌క్లాస్ స్లీపర్ వాల్గు థర్డు క్లాస్ బోగీలు కొచ్చిన్‌కు ఒక థర్డ్‌క్లాస్ క్యారేజి బొంబాయి నుండిసికింద్రాబాద్ ఒలావాకోట్ మంగళూర్‌లకు ఒక థర్డ్‌క్లాస్ క్యారేజి పూనా నుండి కొచ్చిన్‌కు వేయబడుతవి. పరిమితంగా రిజర్వు చేయబడినఅశాఖ మొదేషన్‌లభిస్తుంది

హాలిడే స్పెషల్‌లలో రిజర్వేషన్‌కయి స్లిప్‌లు వి. టి. లో నెం. 18 కౌంటర్ వద్ద మూడవ తరగతి బెర్తులు సీట్లకయి యివ్వబడుతవి. ఇవి కౌంటర్ నెం. 10 వద్ద ఖర్చీ టికెట్లకయి మార్చుకొనవచ్చును. కౌంటర్ నెం. 16, 17ల వద్ద విద్యార్థుల కన్సెషన్ మూడవ క్లాస్ బెర్తులు సీట్లకయి చూడబడుతుంది. ఈ రిజర్వేషన్ హాలిడే స్పెషల్‌లలో ప్రయాణపు తేదీకాక పదిరోజుల ముందు నుండే జరుపబడుతుంది.

హాలిడే స్పెషల్‌లలో పైతరగతులలో రిజర్వేషన్‌ను యథాప్రకారంగా అప్పర్ క్లాస్ రిజర్వేషన్ ఆఫీసు చూస్తుంది. ఈస్పెషల్ ట్రయిన్లకయి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేయబడుతవి.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

సికింద్రాబాదు రైల్వే స్టేషనులో కంట్రాక్టు పద్ధతిమీద 1961 జూన్ 1వ తేదీ నుంచి సైకిల్ స్టాండును రెండు సంవత్సరాల వరకు నిర్వహించుటకు టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్ నమూనా రిజిస్టర్డు తిరుగు రసీదుతో సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు (కమ్మర్షియల్)కు సీలువేసిన కవరులో వుంచిఆకవరుపైసికింద్రాబాదురైల్వే స్టేషన్‌లోని సైకిల్ స్టాండ్ టెండరు అని పేర్కొని 4-5-61 తేదీలోపల లేక ఆరోజుకు కార్యాలయానికి చేరునట్లు పంపవలెను. పూర్తి వివరాలకు సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు స్టేషన్ సూపరింటెండెంట్‌ను గాని లేక సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వే డివిజనల్ కమ్మర్షియల్ సూపరింటెండెంటునుగాని కలుసుకొనవలెను.

తరవు పిటిషన్లను రిజిస్ట్రేషను ఆఫీసరు (రెవెన్యూ డివిజినల్ అధికారి)కు గానీ లేదా అందుకు సంబంధించిన మరెవరైనా అధికారికిగాని స్వయంగా దాఖలుచేయవచ్చు లేక రిజిస్టరు పోస్టులో పంపించవచ్చును. 1960 ఓటర్లనమోదు నియమావళినుంచి పత్రికాక్లెయిము దరఖాస్తుపైగానీ లేదా అభ్యంతరపు పిటిషను పైగాని ఆప్రాంతపు ఓటర్లజాబితాలలో పేరువున్న ఎవరైనా వ్యక్తి వంతకం వుండటం అవసరం. ఓటర్ల జాబితాలోని ఏదైనా అంశం లేక అంశాలవిషయంలో తెలుపుకునే అభ్యంతరాలకు అందుకు సంబంధించిన వ్యక్తి వాటిని దృష్టికి తెచ్చినప్పుడే ప్రాధాన్యం ఇవ్వడమవుతుంది. నిర్ణీత గడువులోపుగా రానటువంటి లేదా నిర్ణీత పద్ధతిలో లేనటువంటి క్లెయిము దరఖాస్తులు, అభ్యంతరపు పిటిషన్‌లు నిరాకరించబడతాయి. క్లెయిములు, అభ్యంతరాలన్నింటిని రిజిస్ట్రేషను అధికారి పరిష్కరిస్తాడు. క్లెయిము దరఖాస్తు పెట్టుకున్న లేదా అభ్యంతరపు పిటిషను దాఖలుచేసిన వ్యక్తి వాటివిషయంలో ఏదైనా అంతిమ నిర్ణయం గైకొనబడనిపూర్వం ఏదైనా సమాచారం కొరకు వ్రాయవచ్చు.

మెడిచల్‌లో వ్యవసాయ దార్ల సంఘం

హైదరాబాదు, ఏప్రిల్ 19

చెన్నపురం తాలూకా మెడిచల్ గ్రామరైతులు యీనెల 6న సమావేశమై వ్యవసాయ దార్ల సంఘాన్ని నెలకొల్పి,సంస్థ కార్యవర్గ సభ్యులుగా యీ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీ కె. చిత్తారి, శ్రీ సి. యాదయ్య, కార్యదర్శి, సహాయ కార్యదర్శులు కోశాధికారులు శ్రీయుతులు వి. బాలయ్య, యం. బాలయ్య వి. అడివయ్యలు ఎన్నికైనారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 19

ప్రారంభం	32-76
ముగింపు	32-74

ఆర్మూరు, నిజామాబాదు పంచాయత్ సమితులు

హైదరాబాదు, ఏప్రిల్ 19

ఆర్మూరు పంచాయత్ సమితి అధ్యక్షునిగా మర్డి గ్రామ పంచాయత్ సర్‌పంచ్ గంగాధరరావు ఎన్నికయినారు.

సిర్‌పూర్ గ్రామపంచాయతీ సర్‌పంచ్ ఎస్. నరసింగరావు నిజామాబాద్ పంచాయత్ సమితి బ్లాక్ అధ్యక్షునిగా ఎన్నికయినారు.

అర్థిక, వ్యాయశాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 26 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు అనపర్తి (గుంటూరు తాలూకా) చేరుకుంటారు. నర్సారావు పేట, గుత్తికొండ, చింతపల్లి, మాచర్ల ప్రాంతాలలో పర్యటించి, ఏప్రిల్ 28 వ తేదీ ఉదయము 9-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

హైదరాబాద్ ఆయిల్స్ & సీడ్స్ ఎక్స్ఛేంజి లిమిటెడ్

కిషన్‌గంజ్, హైదరాబాద్

ప్రకటన

అవసరమయిన మార్పులతోను లేక యథాప్రకారము దిగువ తీర్మానములను ప్రత్యేక తీర్మానములుగా ఆమోదించుటకు హైదరాబాద్ ఆయిల్స్ & సీడ్స్ ఎక్స్ఛేంజి లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము రిజిస్టర్డ్ కార్యాలయము నెం. 15-2-677, కిషన్‌గంజ్, హైదరాబాద్‌నందు 20-5-1961 శనివారం సా॥ 2.0 గం॥ జరుపబడునని ఇందుమూలమున తెలుపనైనది.

(1) ఎక్స్ఛేంజి అసోసియేషన్ మెమొరాండం దిగువప్రకారం సవరించబడినదని తీర్మానించనైనది :-

(ఎ) హైదరాబాద్ ఆయిల్స్ & సీడ్స్ ఎక్స్ఛేంజి లిమిటెడ్ అసోసియేషన్ మెమొరాండం 8 వ క్లాజ్ (అల్లెట్టు క్లాజ్) లోని సబ్‌క్లాజులలో ఎక్కడ అవసరమయ్యేయెడల "ఆయిల్స్ మరియు/ లేక ఆయిల్‌సీడ్స్" పదముల తరువాత ప్రతి సబ్‌క్లాజులోను మరియు/ లేక ఇతర కమాడిటిస్" అనేపదముల చేర్పుట.

(బి) అసోసియేషన్ మెమొరాండం యొక్క సబ్-క్లాజ్ (ఎ. ఎల్) తరువాత (8) వ క్లాజులో దిగువ నుదాహరించిన (ఎ ఎమ్) సబ్-క్లాజ్ చేర్పుట. "(ఎ ఎమ్) పదములు "ఇతర కమాడిటిస్" ఈ క్లాజు యొక్క ఏ సబ్‌క్లాజులోనైన అర్థమిచ్చుటకు మరియు చేర్పుటకు మరియు ఎల్లప్పుడు అర్థమిచ్చుటకు, చేర్పుటకు, అన్నివిధములైన ఆయిల్ కేక్స్, డీ- ఆయిల్ కేక్స్, ఆయిల్ కేక్స్ పౌడి, ఎక్స్‌పెల్డ్, ప్రెస్‌డ్ లేక కరగించుటవల్ల వచ్చేదానియు మరియు ఆయిల్స్ ఆయిల్‌సీడ్స్, ఆయిల్ కేక్స్ ఉత్పత్తులు అదనపు ఉత్పత్తులు మరియు ఆయిల్స్ మరియు ఆయిల్ సీడ్స్‌కు సంబంధించిన ఉత్పత్తులు మరియు అదనపు ఉత్పత్తులు; పసుపు మరియు అన్ని విధములైన వ్యవసాయ ఉత్పత్తులు మరియు అన్ని విధములైన అదనపు ఉత్పత్తులు"

(2) ఎక్స్ఛేంజి అసోసియేషన్ ఆర్టికల్స్ దిగువవిధముగా సవరించబడునని ఇందుమూలమున తీర్మానించనైనది :-

(ఎ) ఎక్స్ఛేంజి యొక్క అసోసియేషన్ ఆర్టికల్స్‌లో "ఆయిల్ మరియు లేక ఆయిల్‌సీడ్స్" పదములు అవసరమయ్యేచోట "మరియు/ లేక ఇతర కమాడిటిస్" అనేపదముల చేర్పుట:-

(బి) 1 వ ఆర్టికల్‌లో చివర దిగువపేర్కొనబడిన వివరము చేర్పబడును. "ఇతరకమాడిటిస్ అర్థమిచ్చుట మరియు చేర్పుట మరియు అన్నివిధములైన ఆయిల్ కేక్స్, డీ- ఆయిల్ కేక్స్, ఆయిల్ కేక్ పౌడి, అది ఎక్స్‌పెల్డ్, ప్రెస్‌డ్ లేక, కరగించుటవల్ల వచ్చే దానికమయినను అన్నిటికి ఎల్లప్పుడు అర్థమిచ్చుట లేక చేర్పుట మరియు ఆయిల్స్, ఆయిల్ సీడ్స్ యొక్క